



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 43 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి గురువారం 17 అక్టోబర్ 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda





# మూసీపే సవాల్..

## ఎత్తులకు పై ఎత్తులు వేస్తోన్న కాంగ్రెస్, బీఆర్ఎస్..!

- ప్రక్షాళన పనులు వేగిరం చేసిన సర్కారు
- అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ఎత్తులు
- గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ మీటింగ్
- తిప్పికొట్టేందుకు అధికార పార్టీ రెడీ
- గాంధీభవన్లో పీసీసీ చీఫ్ మీటింగ్
- గత సర్కారు తీసుకున్న లోన్‌ను ప్రస్తావిస్తున్న కాంగ్రెస్
- రాష్ట్రంలో అధికారం పోగానే మాట మార్చడంపై మండిపాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**మూసీ ప్రక్షాళన అంశం కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్‌గా మారింది. అధికార పార్టీ మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును సీరియస్ గా తీసుకొని రివర్ బెడ్ లో నిర్మించిన ఇండ్లను కూల్చివేస్తోంది. నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయిస్తోంది. దీనిని బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోంది. ఈ అంశాన్ని తమకు అనుకూలంగా మల్చుకునేందుకు గులాబీ పార్టీ యత్నిస్తోంది. దానిని అదే స్థాయిలో తిప్పికొట్టేందుకు అటు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. దీనిపై ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు గ్రేటర్ పరిధిలోని కీలక నేతలు, కార్పొరేటర్లతో సమావేశం నిర్వహిస్తోంది. మూసీ ద్వారా తలెత్తే ఇబ్బందులు, నిర్వాసితులకు పునరావాసం అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై చర్చించారు. ఈ సమావేశానికి మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ వ్యక్తిగత కారణాలతో గైర్హాజరయ్యారు. పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ ప్రాభవం కోల్పోవడం.. వచ్చే ఏడాది డిసెంబర్ లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనుండటంతో ప్రజల్లోకి వెళ్లేందుకు హైడ్రా, మూసీ అంశాలను బలమైన అస్త్రాలుగా వినియోగించుకోవాలని సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది. ప్రజా ఉద్యమాన్ని నిర్మించడం ద్వారా పార్టీ వీడుతున్న ఎమ్మెల్యేలను కాపాడుకోవచ్చని బీఆర్ఎస్ భావిస్తోంది. మూసీ సుందరీకరణ వెనుక భారీ స్కాం ఉందనే ఆరోపణను ఎస్టాబ్లిష్ చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపైనా చర్చ జరిగినట్టు సమాచారం. తాము అధికారంలో ఉన్నప్పుడు 16 వేల కోట్లతో సుందరీకరణకు ప్రణాళిక చేశామని, దానిని రేవంత్ సర్కారు లక్షా యాభై వేల కోట్లకు పెంచిందనే ఆరోపణను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తోంది. రియల్ ఎస్టేట్ రంగం సైతం కుదేలైందని ఆరోపిస్తోంది.

**తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ రెడీ**

మూసీ, హైడ్రా అంశాలను లేవనెత్తి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు యత్నిస్తున్న బీఆర్ఎస్ ఎత్తులను చిత్తు చేసేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సైతం అదే స్థాయిలో రెడీ అవుతోంది. బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే మూసీ సుందరీకరణ అంశం తెరమీదకు వచ్చిందని, కేసీఆరే మూసీని థేమ్స్ నది తరహాలో తీర్చిదిద్దుతామని పలుమార్లు చెప్పారని, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసి సుధీర్ రెడ్డిని చైర్మన్ గా నియమించారు. దీనిపై గత సర్కారు లోన్ కూడా తీసుకుందనే

వివరాలు 2లో..

# ఐఏఎస్‌లను రిలీవ్ చేసిన ప్రభుత్వం..

## ఆమ్రపాలి స్థానంలో జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో ఆరుగురు ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. ఐఏఎస్ అధికారులు.. రొనాల్డ్ రోస్, ప్రశాంతి, ఆమ్రపాలి, విశాలాక్షి, వాణీ ప్రసాద్, వాకాటి కరుణలను ప్రభుత్వం రిలీవ్ చేసింది. రిలీవ్ అయిన ఐఏఎస్‌ల స్థానాల్లో ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి స్థానంలో రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ కె.ఇలంబర్తికి అదనపు బాధ్యతలు అప్పగించింది. పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్‌కు, విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియాకు, మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శిగా టి.కె.శ్రీదేవికి ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది.
ప్రభుత్వ ఆదేశాలతో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవోగా ఆర్.వి.కర్ణన్,

వివరాలు 2లో..

### రైతులకు కేంద్రం గుడ్ న్యూస్..

# ఎంఎస్పీ పెంపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ పెన్ పవర్:** దీపావళి పండుగ వేళ రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే రబీ సీజన్‌కు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) పెంపునకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన అధ్యక్షతన 2024, అక్టోబర్ 16న కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రి మండలి నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కుమార్ మీడియాకు వివరించారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వచ్చే రబీ సీజన్ కనీస మద్దతు ధర కోసం రూ.87,657 కోట్లు కేటాయింపునకు మంత్రి మండలి ఆమోదం తెలిపినట్లు ఆయన వెల్లడించారు. గోధుమలు క్వింటాల్‌పై రూ.150, ఆవాలు

వివరాలు 2లో..

# చాలెంజింగ్ కేసుల్లో కూడా సైంటిఫిక్ ఎవిడెన్స్ మస్ట్

- క్రిమినల్ జస్టిస్ సిస్టంలో పోలీసులదే కీ రోల్
- బాధితులకు న్యాయం చేయడమే అంతిమ లక్ష్యం
- డీజీపీ జితేందర్
- రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభం

వివరాలు 2లో..



**హైదరాబాద్ పెన్ పవర్:**క్రిమినల్ జస్టిస్ సిస్టంలో పోలీసులదే కీలకపాత్ర అని డీజీపీ జితేందర్ అన్నారు. విధుల్లో ప్రొఫెషనల్ గా వ్యవహరించాలని సూచించారు. చాలెంజింగ్ కేసులను కూడా సైంటిఫిక్ ఆధారాల ద్వారా ఛేదించాలన్నారు. రాజేంద్రనగర్ లోని పోలీసు అకాడమీలో

# రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు అడ్డంగా నిలబడతాం

- 1980లోనే కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందన్న కేటీఆర్
- పార్టీ లీగల్ సెల్ ద్వారా మూసీ పరీవాహక బాధితులకు అండగా ఉంటామని హామీ
- బిల్డర్లు, వ్యాపారవేత్తలను బెదిరించేందుకే హైడ్రాను తీసుకువచ్చారన్న కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు తాము అడ్డంగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూకట్‌పల్లిలో 1980లో కాంగ్రెస్ ప్రభుత్వమే 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందని వెల్లడించారు. ఏళ్లుగా నివసిస్తున్న పేదలకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో పర్యటించి మురుగు నీటి శుద్ధి కేంద్రాల

వివరాలు 2లో..

# బకాయిలు పెట్టి.. బుకాయింపులా..?

## కేటీఆర్‌కు మంత్రి సీతక్క కౌంటర్

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ ప్రభుత్వం10 నెలల్లోనే రూ.80,500 కోట్ల అప్పులు చేసిందన్న మాజీ మంత్రి కేటీఆర్‌ట్వీట్‌కు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. తొమ్మిదిన్నరేండ్లలో మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని తీసుకొచ్చారని.. అప్పుల వారసత్వానికి ఆద్యులే మీరు అంటూ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. 'మీ హయాంలో అక్షరాల రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారు. వాటికి కిస్తీలు, వడ్డీల కోసం ప్రతి రోజు టంచన్‌గా రూ.207 కోట్లు చెల్లించాల్సి వస్తోంది.

వివరాలు 2లో..



# కేసీఆర్ అసెంబ్లీకి రావాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**మంత్రి పదవి కంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ముఖ్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 2024, అక్టోబర్ 16న నిడమనూరు మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. స్థానిక మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు హాజరయ్యారు.

వివరాలు 2లో..

# తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం... కారు కాల్వలో పడి ఏడుగురి మృతి

- మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు
- మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో విషాదం
- కారు కాల్వలో పడటంతో నీళ్లలో మునిగి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలోని మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు అదుపు తప్పి కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. మృతి చెందినవారిలో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు, ఓ పురుషుడు ఉన్నారు. మెదక్ జిల్లాలోని శివ్వంపేట మండలం ఉసిరికపల్లి వద్ద ఈరోజు సాయంత్రం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులను



వివరాలు 2లో..

# జమ్మూకశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం



- శ్రీనగర్‌లోని షేర్-ఇ- కశ్మీర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ప్రమాణస్వీకారోత్సవం
- ఒమర్ అబ్దుల్లాతో ప్రమాణస్వీకారం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా
- ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఘన విజయం

**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మూకశ్మీర్ సీఎంగా నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అగ్రనేత ఒమర్ అబ్దుల్లా బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీనగర్‌లోని షేర్-ఇ-

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ప్రతి ఇద్దరిలో ఒకరు షాపింగ్

భారతదేశంలో అతి పెద్ద పండుగలు దసరా, దీపావళి. ఇప్పటికే దసరా సరదా తీరింది. మరికొన్ని రోజుల్లో దీపావళి ధమాకా మొదలవుతుంది. వెలుగుల పండుగను జరుపుకోవడానికి వ్యాపారులు, కస్టమర్‌లు ఇద్దరూ ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది ఫెస్టివ్ సీజన్‌లో (రాఖీ పండుగ నుంచి దీపావళి వరకు) కొన్ని లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరిగే అవకాశం ఉంది. 'కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్' జాతీయ ప్రధాన కార్యదర్శి, చాందినీ చౌక్ ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాల్ చెప్పిన ప్రకారం... ప్రస్తుత పండుగ సీజన్ ముగిసేసరికి మన దేశంలో దాదాపు 70 కోట్ల మంది ప్రజలు షాపింగ్ చేస్తారు. అయితే.. రూ.500 లేదా అంతకంటే తక్కువకు కొనుగోలు చేసేవాళ్లు కోకొల్లలుగా ఉండగా, వేలు ఢ లక్షలు ఖర్చు పెట్టే వ్యక్తులు తగ్గారట. అంటే, భారతీయ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తోంది పేద ప్రజలేనని మరోమారు స్పష్టమైంది.అంమి, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న 70 నగరాల్లో ఇటీవల సర్వే నిర్వహించింది. దేశవ్యాప్తంగా వ్యాపారులు వినియోగదార్ల పండుగ కోరికలు తీర్చడానికి సిద్ధంగా ఉన్నారు. రాఖీ పండుగ, వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా దేశవ్యాప్తంగా మార్కెట్‌లు కస్టమర్లతో కళకళలాడాయి. జనమంతా కలిసి భారీగా కొనుగోళ్లు జరిపిన తీరును పరిశీలిస్తే, ఈ ఏడాది పండుగ సీజన్‌లో రూ. 4.25 లక్షల కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉంది. గతేడాది, ఇదే సమయంలో దాదాపు రూ. 3.50 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది.స్థూల అంచనా ప్రకారం, రూ. 4.25 లక్షల కోట్ల వ్యాపారంలో దాదాపు 13 శాతం ఆహారం ఢ కిరాణా, 9 శాతం ఆభరణాలు, 12 శాతం వస్త్రాలు, 4 శాతం డ్రై ఫ్రూట్స్, స్వీట్లు ఢ చిరుతిళ్లు, 3 శాతం గృహోపకరణాలు ఢ సౌందర్య సాధనాలు, 8 శాతం ఎలక్ట్రానిక్స్ ఢ మొబైల్స్, 3 శాతం పూజా సామాగ్రి, 3 శాతం వంటగది సామగ్రి, 2 శాతం మిఠాయిలు ఢ బేకరీ, 8 శాతం బహుమతులు, 4 శాతం ఫర్నిచర్, మిగిలిన 20 శాతం ఆటోమొబైల్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్, బొమ్మలు, ఇతర వస్తువులు, సేవలపై ఖర్చు చేయవచ్చని భావిస్తున్నారు.ప్రస్తుత పండుగ సీజన్‌లో, ఒక్క దిల్లీలోనే ట్రేడ్ ఫిగర్ రూ.75,000 కోట్లను దాటే అవకాశముంది. పండుగల సీజన్ ముగిసిన వెంటనే పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతుంది. ఆ సమయంలోనూ దేశవ్యాప్తంగా వ్యాపారులు పెద్దసంఖ్యలో లావాదేవీలను ఆశిస్తున్నారు. ఫెస్టివ్ సీజన్ తరహాలోనే, వెడ్డింగ్ సీజన్‌లోనూ గిఫ్ట్ ఆర్టికల్స్, స్వీట్లు ఢ స్నాక్స్, డ్రై ఫ్రూట్స్, కూల్‌డ్రింక్స్, రెడీమేడ్ ఫుడ్, బొమ్మలు, కంప్యూటర్లు ఢ ఐటీ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వస్తువులు, హార్డ్‌వేర్, ఆటోమొబైల్స్, ఆభరణాలు, వస్త్రాలు, కిచెన్ సామగ్రి, బాణసంచా, ఫర్నీచర్, గృహాలంకరణ వస్తువులు, చెప్పులు, సౌందర్య సాధనాలు, స్టేషనరీ, పండ్లు, పూలు, పూజా సామాగ్రి, మట్టి పాత్రల వంటి సంప్రదాయ మట్టి వస్తువులు, దేవుళ్ల పటాలు, విగ్రహాలు, పెయింట్స్, ఫ్యాషన్ వస్తువులు, ఈఓఅఢ వస్తువులు, కిరాణా సరుకులు వంటివి భారీగా అమ్ముడవుతాయి. పండుగ సేల్స్ ప్రారంభం.. దసరా, దీపావళి సందర్భంగా ప్రారంభమైన ఈ ఆన్ లైన్ సేల్స్‌లో సాధారణంగానే భారీ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. అయితే ఈ డీల్స్ నుంచి మరింత లాభపడే అవకాశం వినియోగదారులకు ఉంటుంది. అందుకే స్మార్ట్ షాపింగ్ చేయాలి. అలా చేయడం ద్వారా అక్కడ అందించే సాధారణ తగ్గింపుతో పాటు పలు క్యాష్ బ్యాక్ లు, రివార్డులు అదనంగా పొందుకునే అవకాశం ఉంటుంది. క్రెడిట్, డెబిట్ కార్డులు వాడాలి.. షాపింగ్ చేసేటప్పుడు క్రెడిట్, డెబిట్ కార్డులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మీరు షాపింగ్ కోసం ఆ కార్డ్‌లను ఉపయోగిస్తే.. ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు డిస్కౌంట్‌లను అందిస్తున్నాయి. తద్వారా ఎక్కువ మొత్తంలో ఆదా చేసుకునే అవకాశం ఉంటుంది. ఫ్లిప్‌కార్ట్‌లో యాక్సిస్ బ్యాంక్ కార్డ్, అమెజాన్‌లో ఐసీఐసీఐ బ్యాంక్ వంటివి పలు ప్రయోజనాలను అందిస్తున్నాయి. అమెజాన్ సేల్లో ఎస్బీఐ కార్డులను వాడటం వల్ల 10శాతం తక్షణ తగ్గింపును అందుకునే అవకాశం ఉంది.ఎక్స్ఛేంజ్ ఆఫర్లు.. మీరు మీ పాత ఫోన్‌కి బదులుగా కొత్త ఫోన్ కొనడానికి కొంత తగ్గింపును పొందినట్లయితే, దీని కంటే మెరుగైనది ఏముంటుంది. ఈ తగ్గింపును పొందడానికి మీరు ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను ఉపయోగించుకోవచ్చు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల పండుగ సేల్‌లో పలు ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు అందుబాటులో ఉన్నాయి.ఒక వస్తువును కొనుగోలు చేసే సమయంలో ఆ వస్తువు వాస్తవ ధర.. ఆఫర్ ధరలో వ్యత్యాసం చూడాలి. అలాగే వివిధ వెబ్ సైట్లలో ఆ వస్తువు ధరను పోల్చి చూడాలి. దానిపై ఆఫర్లు, క్యాష్ బ్యాక్స్ వంటివి చూసుకోవాలి. దేనిలో అధికంగా లాభపడతామో ఆ ప్లాట్ ఫారం నుంచి కొనుగోలు చేయాలి.విక్రయానికి ముందస్తు యాక్సెస్.. సేల్లో కొన్ని వస్తువులపై మంచి ఆఫర్లు ఉంటాయి. కానీ చాలా తక్కువ స్టాక్ మాత్రమే ఉంటుంది. అలాంటి సమయంలో వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. సాధారణంగా ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌కు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఉన్న కొనుగోలుదారులకు ఈ అవకాశం ఉంటుంది. అమెజాన్ ప్రైమ్ సభ్యులు ఒక రోజు ముందుగానే సేల్‌కు యాక్సెస్‌ను పొందినట్లు, ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులకు కూడా అదే రకంగా అవకాశం ఇస్తారు.ఫెస్టివ్ సీజన్, వెడ్డింగ్ సీజన్‌లో దేశవ్యాప్తంగా జరిగే వేలాది ఫంక్షన్ల కారణంగా హోటళ్లు, రెస్టారెంట్లు, బాంకెట్ హాల్స్, క్యాటరింగ్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, క్యాబ్ సర్వీస్, డెలివరీ సెక్టార్, ఆర్టిస్టులు, సేవల రంగానికి సంబంధించిన ఇతర వర్గాలు కూడా భారీగా లాభపడబోతున్నారు

# బకాయిలు పెట్టి.. బుకాయింపులా..?

- మొదటి పేజీ తరువాయి

అంటే ప్రతి నెల సగటున 6 వేల కోట్ల ప్రజాధనాన్ని మీ అప్పుల కుప్పను కడగడానికే సరిపోతుంది. అప్పుల అప్పారావు లాగా అందిన కాడల్లా అప్పులు చేసి.. రాష్ట్రాన్ని తిప్పలు పెట్టి, వడ్డీలతో ఆర్థిక వ్యవస్థ నడ్డివిరిచిన మిమ్మల్ని దేనితో కొట్టాలి. అప్పులు చాలవన్నట్లు వేల కోట్ల బకాయిలను మీరు చెల్లించలేదు. చేసిన పనులకూ బిల్లులు చెల్లించలేదు. 5 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, ఆరోగ్య శ్రీ, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు, సర్పంచులకు, ఆర్టీసీ, గురుకుల భవనాల ఓనర్లకు అద్దె బకాయిలు, ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిధుల పెండింగ్.. ఇలా ప్రతి శాఖలో వందల కోట్ల బకాయిలు పెట్టి.. ఇప్పుడు బుకాయిస్తే ఎలా?' అని ఫైర్అయ్యారు.

### ఎన్నో పథకాలకు శ్రీకారం

'మీ నిర్వాకంతో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఈ పది నెలల కాలంలో 18 వేల కోట్ల పంట రుణాలను ప్రజా ప్రభుత్వం మాఫీ చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల వంటింటి భారం దించేందుకు రూ. 500 కే గ్యాస్ సిలిండర్, సామాన్యులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నం. ఇప్పటికే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటు ఇలా ఎన్నో ప్రతిష్టాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం. అయినా మీరు అప్పులు, బకాయిలు, హామీల గురించి నీతులు చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది' అని సీతక్క ఎద్దేవా చేశారు.

# రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు అడ్డంగా నిలబడతాం

- మొదటి పేజీ తరువాయి

పనులను పరిశీలిస్తామన్నారు.హైడ్రా వసూళ్లతోనే నాంపల్లిలో కాంగ్రెస్, మజ్లిస్ నేతల మధ్య గొడవ జరిగిందన్నారు. తాము బస్తీల్లోకి వెళ్లి పార్టీ లీగల్ సెల్ ద్వారా బాధితులకు అండగా ఉంటామన్నారు. మూసీ విషయంలో ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడుతోందని విమర్శించారు. మూసీ పరీవాహక పరిధిలోని పేదల ఇళ్లు కూలుస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బిల్డర్లు, వ్యాపారవేత్తలను బెదిరింపులకు గురి చేసేందుకే హైడ్రాను తీసుకువచ్చారని ఆరోపించారు. మూసీ పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు. మూసీ నది పరీవాహక ప్రజలకు యాభై ఏళ్ల క్రితం ప్రభుత్వమే పట్టాలను ఇచ్చి, రిజిస్ట్రేషన్లు చేసిందన్నారు. ఇన్నాళ్లూ వారి చేత నల్లా బిల్లు, కరెంట్ బిల్లు కట్టించుకుందని తెలిపారు. ఇప్పుడు వచ్చి కనీసం నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూలుస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలో రాడార్ స్టేషన్ ఏర్పాటుతో ఒక్క ఉద్యోగమూ రాదన్నారు. పర్యావరణానికి నష్టం కలిగించే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడమేమిటని మండిపడ్డారు.

# ఐఏఎస్‌లను రిలీవ్ చేసిన ప్రభుత్వం..

- మొదటి పేజీ తరువాయి

ఆయుష్ డైరెక్టర్ గా క్రిస్టినా అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. తెలంగాణలో పనిచేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్‌లను తిరిగి ఏపీకి వెళ్లాలని.. ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు తెలంగాణ వెళ్లాలని డీవోపీటీ ఇటీవల ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.తెలంగాణలో పని చేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, వాణి ప్రసాద్, ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్ అధికారిణి సృజన డీవోపీటీ ఆదేశాలను క్యాట్‌లో సవాల్ చేశారు. సొంత కేడర్ స్టేట్లకు వెళ్లాలన్న డీవోపీటీ ఆదేశాలను రద్దు చేస్తూ.. తమను ప్రస్తుతం పని చేస్తోన్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని వేర్వేరుగా క్యాట్‌కు విజ్ఞప్తి చేశారు. డీవోపీటీ ఆదేశాల ప్రకారం.. ఐఏఎస్ అధికారులు సొంత కేడర్ రాష్ట్రాలకు వెళ్లాలని క్యాట్ తీర్పు వెలువరించింది.

క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన సదరు ఐఏఎస్‌లకు అక్కడ కూడా చుక్కెదురైంది. క్యాట్ తీర్పును

సమర్థించిన తెలంగాణ హైకోర్టు సొంత కేడర్ రాష్ట్రాలకు వెళ్లాల్సిందేనని ఐఏఎస్‌లను ఆదేశించింది. రిపోర్ట్ చేశాకే సమస్యలు ఏవైనా ఉంటే వింటామని స్పష్టం చేసింది. దీంతో.. ఐఏఎస్‌లు రిలీవ్ అవ్వక తప్పలేదు. రిలీవ్ అయిన ఐఏఎస్‌ల స్థానాల్లో తెలంగాణ ప్రభుత్వం ఇలా ఇన్‌ఛార్జ్‌లను నియమించింది.

# తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం... కారు కాల్వలో పడి ఏడుగురి మృతి

- మొదటి పేజీ తరువాయి

పాముబండ తండాకు చెందిన వారిగా గుర్తించారు. రోడ్డుపై గుంతలు ఉండటంతో వేగంగా వెళుతున్న కారు కల్వర్టును ఢీకొట్టింది. కారు ఎగిరి పక్కనే ఉన్న కాల్వలో పడింది. దాంతో కారులో ఉన్న వారు నీట మునిగి చనిపోయారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు. కారు నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

### సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

మెదక్ జిల్లా రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని, అవసరమైన సాయం అందించాలని ఆదేశించారు.

# చాలెంజింగ్ కేసుల్లో కూడా సైంటిఫిక్ ఎవిడెన్స్ మస్ట్

- మొదటి పేజీ తరువాయి

నుంచి4 రోజులపాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను డీజీపీ జితేందర్ ప్రారంభించారు. వివిధ జిల్లాలకు చెందిన 400 మంది పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సైంటిఫిక్ఇన్వెస్టిగేషన్, బాంబ్ స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, కంప్యూటర్ అవగాహనపై పోటీలు నిర్వహించారు.

కేసుల ఛేదన, ఆధారాల సేకరణపై ఉన్నతాధికారులు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ 'పోలీసుల అంతిమ లక్ష్యం బాధితులకు న్యాయం చేకూర్చడమే. అందుకే పోలీసులు సైంటిఫిక్

ఎవిడెన్స్ ద్వారా కేసులు చేర్చడంలో ప్రావీణ్యం సంపాదించాలి. సమాజ సేవలో పోలీసులు శక్తి వంచన లేకుండా పనిచేయాలి' అని సూచించారు. అదనపు డీజీ సీఐడీ శిఖా గోయల్ మాట్లాడుతూ నేరాలను అదుపు చేయడానికి పోలీసులు కొత్తకొత్త విధానాలను నేర్చుకోవాలన్నారు. డ్యూటీ మీట్లో నేర్చుకున్న మెలకువలతో జారండ్ లో జరగబోయే నేషనల్ లెవెల్ పోలీస్ మీట్ లో సత్తా చాటాలని సూచించారు.

# జమ్మూకశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం

- మొదటి పేజీ తరువాయి

కశ్మీర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఒమర్ అబ్దుల్లాతో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రమాణస్వీకారం చేయించారు. దీంతో కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ కు తొలి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా చరిత్రకెక్కారు. ఈ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ఇండియా కూటమి నేతలు విచ్చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో పాటు పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ, డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధి, ఆప్ నేత సంజయ్ సింగ్, ఎన్సీపీ-ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, సీపీఐ నేత డీ రాజా హాజరయ్యారు.

కాగా, పదేళ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూకశ్మీర్ ప్రజలు ఇండియా కూటమికి 90 స్థానాలకు గానూ 49 స్థానాల్లో గెలిపించి అధికారాన్ని కట్టబెట్టారు. మొదటిసారి ఒంటరిగా అధికారంలోకి రావాలని భావించిన బీజేపీ 29 సీట్లకే పరిమితమైంది. అలాగే ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ సత్తా చాటింది. ఆ పార్టీ ఏకంగా 42 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్‌కు మాత్రం చేదు ఫలితాలే వచ్చాయి. నేషనల్ కాన్ఫరెన్స్‌తో కలిసి కేవలం 6 స్థానాల్లో మాత్రమే ఆ పార్టీ విజయం సాధించింది.

# మూసీపే సవాల్..

- మొదటి పేజీ తరువాయి

విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గ్రేటర్ నాయకులకు పీసీసీ చీఫ్ సూచించనున్నారు.

అధికారం కోల్పోగానే కొత్త పల్లవి అందుకున్నారని ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు కార్పొరేటర్లు, గ్రేటర్ లీడర్లకు వివరించనున్నారు. మూసీ ప్రక్షాళన వల్ల మురికి కాల్వ పక్కన ఉన్న ఇరుకు ఇంట్లోంచి డబుల్ బెడ్రూం ఇంటికి వెళ్తారని, ట్రాన్స్ పోర్టేషన్ ఖర్చులను కూడా ప్రభుత్వం భరిస్తుందనే అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంతా తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. మూసీని అలాగే వదిలేస్తే హైదరాబాద్ నగర ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని, అందరి బాగుకోసం కలిసినడుద్దామనే నినాదాన్ని తెరమీదకు తెచ్చేందుకు కాంగ్రెస్ రెడీ అవుతోంది.

# కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి కాదు ఒక బాధ్యత అని అన్నారు. ఇక, మాజీ మంత్రి జానారెడ్డిపై ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రశంసలు కురిపించారు. పదవి ఉన్న లేకున్నా జనా రెడ్డినే ఒక పెద్ద పదవని కొనియాడారు. ప్రత్యక్ష రాజకీయాల్లో లేకున్నా ఇద్దరు కొడుకులను భారీ మెజార్టీతో గెలిపించుకున్నారన్నారు. పదేళ్లు తెలంగాణను పాలించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడు వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని ఫైర్ అయ్యారు. ప్రతిపక్షం అంటే సీఎం తర్వాత ప్రధానమైన స్థానమని.. ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీకి రావాలని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా నల్గొండ జిల్లాకు రూ.516 కోట్లు కేటాయించామని తెలిపారు.

# రైతులకు కేంద్రం గుడ్ న్యూస్.. ఎంఎస్పీ పెంపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజీ తరువాయి

క్వింటాల్‌పై రూ.300, శెనగలు క్వింటాల్‌పై రూ.210 పెంచినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపుతో పాటు.. వారణాసిలో రైల్-రోడ్ బ్రిడ్జి నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ.2,642 కోట్లతో వారణాసిలో గంగానదిపై రైల్-రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. పండుగ వేళ డీఏ పెంపుతో ఉద్యోగులు, కనీస మద్దతు ధర పెంచడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రెండోసారి... నేడు హర్యానా సీఎంగా నాయబ్ సైని ప్రమాణ స్వీకారం

**సైనిని శాసన సభాపక్ష నేతగా ఎన్నుకున్న బీజేపీ శాసన సభాపక్షం**

**సైనికి శుభాకాంక్షలు తెలిపిన అమిత్ షా**

**ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్న ప్రధాని మోదీ**



హర్యానా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనికి బీజేపీ మరోసారి అవకాశం ఇచ్చింది. ఈరోజు జరిగిన శాసనసభా పక్ష సమావేశంలో సైనిని శాసన సభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్, పార్టీ సీనియర్ నేత అనిల్ విజ్ ఆయన పేరును ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.నాయబ్ సింగ్ సైని రేపు హర్యానా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ పరిశీలకులుగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ హాజరయ్యారు. సైనికి వారు శుభాకాంక్షలు తెలిపారు.

రేపటి ప్రమాణ స్వీకారానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. 90 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న హర్యానాలో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 37 సీట్లలో గెలిచింది.

# కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌కు తప్పిన ప్రమాదం... హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. ప్రతికూల వాతావరణం కారణంగా రాజీవ్ కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఉత్తరాఖండ్ అదనపు సీఈవోతో కలిసి ఆయన ఆ రాష్ట్రంలోని మున్సియారి ప్రాంతానికి వెళుతుండగా ఫిథోర్‌గఢ్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెలికాప్టర్‌ను సురక్షితంగా ల్యాండింగ్ చేయడంతో అందులోని వారంతా సురక్షితంగా బయటపడినట్టు ఉత్తరాఖండ్ ప్రభుత్వం తెలిపింది.వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఇక్కడి పర్వత ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. అప్రమత్తమైన పైలట్ అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు అధికారులు తెలిపారు. వాతావరణ పరిస్థితులు చక్కబడ్డాక అధికారులు తిరిగి ప్రయాణం కొనసాగిస్తారని వెల్లడించారు.

# ఇందిరమ్మ కమిటీలతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం



**హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలన ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి ఇందిరమ్మ కమిటీలను ఓ అవకాశంగా ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. కాస్త ఆలస్యమైనా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటును ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల నాటికి గ్రామాలన్నింటిపై ఇందిరమ్మ కమిటీల ప్రభావం ఉండేలా చూసుకోనున్నారు. అంటే.. ప్రతి ప్రభుత్వ లబ్దిదారుడు కాంగ్రెస్ ను దాటిపోడు. అంతే కాదు ఇతర కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లనూ చేజారిపోకుండా చూసుకోవచ్చు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరవాత ఇందిరమ్మ కమిటీల ప్రస్తావన తెచ్చారు. ప్రభుత్వ ప్రతి పథకం ప్రజలకు ఇందిరమ్మ కమిటీల ద్వారానే చేరుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని పార్టీని ప్రతి ఇంటికి తీసుకెళ్లేలా చేయాలని ఆయన అనుకున్నారు. కారణం ఏమైనా తర్వాత ఆలస్యం జరిగింది. రుమమాఫీని ప్రకటించారు. హడావుడిగా అమలు చేశారు. కానీ ఆ రుణమాఫీని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం సరిగ్గా జరగలేదు. ఇందిరమ్మ కమిటీలు ఉంటే నేరుగా ఇంటింటికి తీసుకెళ్లేవారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పుడు ఆ కమిటీ చేతుల మీదుగానే ఇళ్ల నిర్మాణ పథకానికి లబ్దిదారులను ఎంపిక చేయబోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్ని ఇప్పటికే నిర్వహించాల్సి ఉంది. కానీ కులగణన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆ మేరకు ఇప్పుడు ప్రక్రియను ప్రారంభించారు. నివేదిక వచ్చిన తర్వాత ఇతర చట్టపరమైన పనులు పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించాలంటే మరో నాలుగైదు నెలల సమయం పట్టవచ్చు. పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ పాలక మండలులు గడువు మాత్రమే ఇప్పటికి ముగిసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గడువు మరో ఏడాది వరకూ ఉంది. అన్నీ ఒకే సారి పెట్టేద్దామని అనుకుంటే.. మరో ఏడాది తర్వాత ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అప్పటికి ఇందిరమ్మ కమిటీ గ్రామాల్లో పట్టు సాధించే అవకాశం ఉంది. నిజానికి ఇందిరమ్మ కమిటీలు వంటి ఏర్పాటు రెండు వైపులా పదునున్న కత్తి లాంటివి. ఎందుకంటే ఎంత ప్లస్ ఉంటుందో అంత మైనస్ ఉంటుంది. ఈ కమిటీల సభ్యులు ప్రజలతో పారదర్శకంగా వ్యవహరించారు. అర్హులైన లబ్దిదారులను మాత్రమే ఎంపిక చేయాలని ఎక్కడైనా పక్షపాతం చూపించినట్లుగా ఆరోపణలు వస్తే ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది. అందుకే ఇందిరమ్మ కమిటీల సభ్యుల్లో కీలకమైన వ్యక్తుల్ని ఎంపిక చేసుకోవాల్సి ఉంది. ఇప్పుడు సర్పంచ్‌లు లేరు కాబట్టి స్పెషలాఫీసర్లే కమిటీ చైర్మన్ గా ఉంటారు. అయినా పార్టీ నేతల ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. ఈ కమిటీలపై వ్యతిరేక ప్రచారం సహజంగానే జరుగుతుంది. కానీ ప్రజలు నమ్మకంగా ఉండేలా చూసుకోవడం ఆ కమిటీల మీదనే ఆధారపడి ఉంటుంది. అంతా సాఫీగా సాగితే కాంగ్రెస్ పార్టీ పునాదుల్ని ఇందిరమ్మ కమిటీలు మరింత బలోపేతం చేస్తాయని అనుకోవచ్చు.

# ఇద్దరు పిల్లల తల్లిపై మోజు పడి...



**హైదరాబాద్,అక్టోబరు 15, పెన్ పవర్:** సూరారం పీఎస్ పరిధిలో నాలుగు రోజుల కనిపించకుండా పోయిన చిన్నారి కేసు విషాదాంతమైంది. హైదరాబాద్ సూరారం బాలిక హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనుమానితుడిగా తిరుపతి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడంతో కీలక విషయాలు బయటకొచ్చాయి. మొత్తం కుటుంబాన్ని చంపేందుకు నిందితుడి కుట్ర చేసినట్లు పోలీసులు గుర్తించారు. బాలిక తల్లిపై మనసుపడ్డ నిందితుడు తిరుపతి.. ఇద్దరు పిల్లలు, ఆమె భర్తను చంపేందుకు ప్లాన్ చేసినట్లు ఒప్పుకున్నాడు. దానిలో భాగంగానే.. పిల్లల్ని చంపేసి ముళ్ల పొదల్లో పడేయాలని నిర్ణయించుకుని ఒక బాలికను దారుణంగా హత్య చేసిన నిందితుడు.. మరో చిన్నారి హత్యకు సిద్ధమైనట్లు పోలీసుల విచారణలో వెల్లడి కావడం కలకలం రేపుతోంది. ఇక.. పాపను హత్య చేసి మేడ్చల్ అటవీ ప్రాంతంలో వేసినట్లు చెప్పడంతో ఆయా ప్రాంతాల్లో గాలించారు పోలీసులు. దాంతో.. అటవీ ప్రాంతంలో మూట కట్టి పడేసిన ఓ సంచిని స్వాధీనం చేసుకున్నారు. పాప డెడ్‌బాడీగా గుర్తించి.. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు పోలీసులు.. కాగా.. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసరగడి గ్రామంలో గోనె సంచిలో బాలిక మృతదేహం లభించినట్లు పోలీసులు తెలిపారు. అదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రభాకర్ కుటుంబంతో సూరారంలో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 12న కుమార్తె ఏం.జోష్న (7) కనిపించడం లేదని సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత పోలీసులు బాలిక కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలోనే.. అనుమానంతో తిరుపతిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో చిన్నారి కుటుంబంలో విషాదం నెలకొంది. 12 ఏళ్ల కుమార్తె హత్యపై తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గోనె సంచిలో బాలిక మృతదేహం కనిపించింది. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణం జరిగింది. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసరగడి గ్రామంలో గోనె సంచిలో బాలిక మృతదేహం లభించింది. చిన్నారులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, అపరిచితులకు దూరంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రభాకర్ హైదరాబాద్ వచ్చి కుటుంబంతో పాటు సూరారం కాలనీలో నివాసం ఉంటున్నాడు. కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వారికి ఇద్దరు కుమార్తెలు కాగా, జోత్స్న పెద్ద కుమార్తె, వయసు ఏడు సంవత్సరాలు. ఈ విషయంపై పోలీసుల నుంచి సమాచారం అందుకున్న బాలిక తండ్రి ప్రభాకర్, తల్లి సుమ కన్నీరు మున్నీరవుతున్నారు. వారి పక్క ఊరైన తిరుపతి వీరి ఇంటికి వచ్చే క్రమంలో సుమతో పరిచయం ఏర్పడింది. ఆమెను కలిసేందుకు వస్తున్న క్రమంలో పాప అడ్డు వస్తుందనే హత్య చేసి ఉంటాడని పోలీసులు చెబుతున్నారు. పోలీసులు కేసు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## బీరు బాటిల్ లో మందు పాతర



**ఖమ్మం, అక్టోబరు 16, పెన్ పవర్:** తమను వేటాడుతున్న భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు భారీ ప్లాన్ చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా.. బీరు సీసాలో మందుపాతరను అమర్చారు. భద్రతా బలగాలు ముందే గుర్తించడంతో ప్రమాదం తప్పింది. పూసుగుప్ప అడవుల్లో ఈ ఘటన జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టులు భారీ ప్లాన్ వేశారు. భద్రతా బలగాలే లక్ష్యంగా బీరు సీసాలో మందుపాతలను అమర్చారు. మూడుచోట్ల అమర్చిన మందుపాతరలను భద్రతా బలగాలు గుర్తించాయి. బీరు సీసాల్లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ (ఐఈడీ) లను అమర్చారు. సీఆర్పీఎఫ్-81 బలగాలు కూంబింగ్ చేస్తున్న సమయంలో ఇవి కనిపించాయి. వీటిని జాగ్రత్తగా వెలికితీసి పేల్చేశారు. స్థానిక సీఐ రాజువర్మ వీటి గురించి భద్రతా బలగాలతో చర్చించారు. మావోయిస్టులపై దాడులతోపాటు.. లొంగుబాటును ప్రోత్సహించేందుకు కేంద్రం ఆలోచన చేస్తోంది. మావోయిస్టు ఉద్యమాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా అందుగులు వేస్తోంది. ఇందుకు ఉమ్మడి ఏపీలో అనుసరించిన విధానాలపై అధ్యయం చేయించే యోచన కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాంతి చర్చలు జరిగాయి. గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో మావోయిస్టు కార్యాకలాపాలు సాగేవి. కానీ.. ప్రస్తుతం ఒక్క ఛత్తీస్‌ఘడ్‌లోనే వీరి ఉనికి గట్టిగా ఉన్నట్టు కేంద్రం ఒక అంచనాకు వచ్చింది. ఈ నేపథ్యంలో.. ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్యంపై భద్రతా బలగాలు ఫోకస్ పెట్టాయి. ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసుకొని వేట కొనసాగిస్తున్నాయి. దండకారణ్యంలో భద్రతా బలగాలు ఇప్పటికే 47 క్యాంపులు ఏర్పాటు చేశాయి. మరో 16 క్యాంపులు పెట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. ఈ క్యాంపుల ద్వారా జరిపిన ఆపరేషన్లలో ఇప్పటివరకు 230 మంది మావోయిస్టులు చనిపోయారు. 812 మంది అరెస్టయ్యారు. 723 మంది లొంగిపోయారు. ఈ ఒక్క ఏడాది కాలంలోనే ఏకంగా 1765 మంది మావోయిస్టులు తగ్గిపోయారు. ఒక్క ఏడాదిలోనే 1765 మంది బలం తగ్గడంతో మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గాయని తెలుస్తోంది. అయితే.. కేవలం దండకారణ్యంలో మాత్రం వీరి కార్యకలాపాలు సాగుతున్నాయి. దీంతో బలం తక్కువగా ఉన్న నేపథ్యంలో.. ఈజీగా వారిపై పైచేయి సాధించవచ్చనే అభిప్రాయంలో భద్రతా బలగాలు ఉన్నాయి. అందుకే ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసుకుంటూ దూసుకెళ్తున్నాయి. వీరిని ఎదుర్కొవడానికి మావోయిస్టులు కూడా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

# డ్రగ్స్ ఫ్రీ కోసం రంగంలోకి అకున్ సబర్వాల్



**హైదరాబాద్, అక్టోబరు 16, పెన్ పవర్:** తెలంగాణలో డ్రగ్స్ మాట వినపడాలంటే భయపడాలంటూ పిలుపునిచ్చారు. డ్రగ్స్ మహమ్మారితో కుటుంబాలు నాశనం అవుతున్నాయని, ఉద్యమాలకు కేరాఫ్ అయిన తెలంగాణ డ్రగ్స్ రాజ్యమేలుతోందని ఆ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే.. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాను తరిమికొట్టేందుకు వేగంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని అర్థం అవుతోంది. ఇందుకోసం ఆయన ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి బాధ్యతల స్వీకరణ సందర్భంలోనూ రేవంత్ డ్రగ్స్ మహమ్మారిపై కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు రాష్ట్రాన్ని డ్రగ్స్ ఫ్రీ తెలంగాణగా మారుస్తానంటూ శపథం చేశారు. తెలంగాణలో డ్రగ్స్ మాట వినపడాలంటే భయపడాలంటూ పిలుపునిచ్చారు. డ్రగ్స్ మహమ్మారితో కుటుంబాలు నాశనం అవుతున్నాయని, ఉద్యమాలకు కేరాఫ్ అయిన తెలంగాణ డ్రగ్స్ రాజ్యమేలుతోందని ఆ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే.. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాను తరిమికొట్టేందుకు వేగంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ఇటీవల రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కేటీఆర్ పై వ్యాఖ్యలు చేసిన సందర్భంగా సినీ నటుడు నాగార్జున ఫ్యామిలీని కూడా ప్రస్తావించారు. నాగచైతన్య-సమంత విడాకుల అంశాన్ని ఆమె లేవనెత్తారు. దాంతో నాగార్జున ఆ వ్యాఖ్యల్ని సీరియస్‌గా తీసుకున్నారు. అటు యావత్ టాలీవుడ్ సినీ ప్రపంచం కూడా సురేఖ వ్యాఖ్యల్ని ఖండించారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి సురేఖ వ్యాఖ్యల్ని తప్పుబట్టారు. దాంతో ప్రతిపక్షంతో కలిసి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ హైడ్రా కూల్చివేసినప్పటికీ ఎవరూ పెద్దగా స్పందించలేదు. అలాగే.. నంది అవార్డులను కాస్త గద్దర్ అవార్డులుగా మార్చినప్పుడు కూడా పెద్దగా పట్టించుకోలేదు. ఇక దాంతో అప్పటి నుంచే టాలీవుడ్ వర్సెస్ ప్రభుత్వం అన్నట్లుగా కోల్డ్‌వార్ నడుస్తూనే ఉంది. సురేఖ వ్యాఖ్యలపై ఒక్కసారిగా అందరూ ముందుకు రావడంతో ప్రభుత్వం పెద్దలు కూడా సీరియస్‌గా తీసుకున్నారు. ఇందులో భాగంగానే గతంలో టాలీవుడ్ డ్రగ్స్ కేసును మరోసారి తెరమీదకు తీసుకొచ్చేందుకు ప్లాన్ సిద్ధం చేసినట్లు సమాచారం. అందుకే.. టాలీవుడ్ డ్రగ్స్ కేసులో కీలకంగా వ్యవహరించిన ఐపీఎస్ అకున్ సబర్వాల్‌ను మరోసారి తెలంగాణకు తీసుకొస్తున్నారు. మరోసారి ఆ కేసును తోడి అందులో భాగస్వాములైన వారిపై చర్యలు తీసుకునేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అయితే.. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ అప్పీల్‌తో పలువురు సినీ ప్రముఖులు డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా షార్ట్ వీడియోలు చేసి ప్రచారం సాగిస్తున్నప్పటికీ.. ఇంకా చాలా మంది టాలీవుడ్‌లో డ్రగ్స్ వినియోగిస్తున్నారని అపవాదు ఉంది. అందుకే.. ఈ కేసుపై పూర్తి అవగాహన ఉన్న అకున్ సబర్వాల్‌ను మరోసారి రంగంలోకి దింపబోతోంది. అకున్ ఎంట్రీతో మరోసారి టాలీవుడ్‌లో ప్రకంపనలు మొదలు కానున్నాయన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే చాలా మంది టాలీవుడ్ ప్రముఖులను ఆయన విచారించారు. ఇంకా కొంత మందిని విచారించే క్రమంలో ఆయనను బదిలీ తప్పలేదు. దాంతో అప్పటి నుంచి ఆ కేసు మూలనపడింది. ఇక ఇప్పుడు ఆయన రాకతో ఈ డ్రగ్స్ కేసు ఎటు మలుపు తిరుగుతుందా అని ఉత్కంఠ అందరిలోనూ కనిపిస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఆ టెన్షన్ మరింత ఎక్కువైనట్లుగా ప్రచారం జరుగుతోంది. మొత్తానికి తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేటుగా మార్చే క్రమంలో రేవంత్ సర్కార్ మరోసారి టాలీవుడ్ నుంచే తన పనిని మొదలుపెట్టబోతున్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## మెదక్ పై దృష్టి...




**హైదరాబాద్, అక్టోబరు15, పెన్ పవర్:** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సరైన స్థానాలు దక్కని నియోజకవర్గల్లో మెదక్ ఒకటి. లోకల్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో అన్ని జిల్లాలపై ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ పార్టీ మెదక్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందిరాగాంధీ ఎంపీగా గెలిచిన నేల కావడంతో పూర్వ వైభవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలోనే మంగళవారం గాంధీ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి, మంత్రులు దామోదర్ రాజ నర్సింహ, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, ఎమ్మెల్యే రోహిత్ రావ్, ఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని మహేష్ గౌడ్ అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముందున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అద్భుతమైన పాలన చేస్తున్నారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళు ,, ఉద్యోగాల కల్పన, ఫ్రీ బస్, రుణ మాఫీ, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, స్కిల్ యూనివర్సిటీ ఇలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని జిల్లా నేతలకు పిలుపునిచ్చారు.

ప్రజల మద్దతు ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉండేలా కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో మరింత లోతుగా పని చేయాలని, రాబోయే ఎన్నికలలో మరింత గట్టిగా పని చేయాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, నియోజకవర్గ నాయకులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. మెదక్ జిల్లాలో మంచి ఫలితాలు సాధించే దిశగా పని చేయాలని చెప్పారు. దీపాదాస్ మున్షి మాట్లాడుతూ, మెదక్ అంటే కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రాధాన్యత ఉన్న జిల్లా అని అన్నారు. ఇక్కడ ఇందిరా గాంధీ గతంలో ఎంపీగా పని చేశారని గుర్తు చేశారు. “కార్యకర్తలకు మెదక్ అంటే ఎంతో ప్రేమ, అభిమానం ఉంది. మెదక్ జిల్లాలో కేసీఆర్, హరీష్ రావు లాంటి బీఆర్ఎస్ లీడర్స్ ఉన్నారు. అక్కడ మనం చాలా కష్టపడి పని చేయాలి. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి వెళ్లాయి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేస్తున్నాయి. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో మనం మంచి వ్యూహంతో పని చేయాలి. మంచి ఫలితాలు వచ్చేలా అందరూ క్షేత్రస్థాయిలో గట్టి పట్టుదలతో ముందుకు వెళ్లాలి” అని సూచించారు మున్షి.

## గుండె పోటుతో ఆర్ టి సి డ్రైవర్ మృతి

**పెన్ పవర్:** బాపట్ల డిఫో కు చెందిన ఆర్ టి సి బస్సు రేపల్లె నుంచి చీరాల వెళుతున్న ఆర్ టి సి బస్సు కర్లపాలెం ముకుంద టీ స్టాల్ దాటిన తరువాత బస్సు డ్రైవర్ కు గుండెపోటు రావడంతో బస్సును పక్కనే ఉన్న పొలాలలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ డి. సాంబశివరావు చనిపోయారు. బస్సును పొలాలలోకి వెళ్లే సమయంలో ముందు వెళుతున్న సైకిల్ ను డీ కొట్టింది. సైకిల్ పై వెళుతున్న పిట్టు వెంకటేశ్వరరెడ్డి కాలికి తీవ్ర గాయమైంది. బస్సులో సుమారు ప్రయాణికులు సుమారు 60 మంది ఉన్నట్లు కండక్టర్ వినుకొండలరావు తెలిపారు. ప్రయాణికులు అందరూ క్షేమంగా ఉన్నారు.

## గోడ కూలి ఐదు వాహనాలు ధ్వంసం

**విజయవాడ పెన్ పవర్:** విజయవాడ – సూర్యారావుపేట పీఎస్ పరిధిలో కమల నెహ్రూ మహిళా హాస్టల్ ప్రహరీగోడ కూలి ప్రమాదం జరిగింది. ఘటనలో ప్రహరీ గోడ వెంట పార్కింగ్ చేసిన ఐదు వాహనాలు ధ్వంసం అయ్యాయి. . ఆ సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## బీఆర్ఎస్ కార్యకర్త ఆరెస్టు

**జగిత్యాల పెన్ పవర్:** జగిత్యాలలో బీఆర్ఎస్ కార్యకర్తను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసారు. రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు అనుమల్ల మహేష్ ను రాయికల్ పీఎస్ కు తరలించి తరువాత హైదరాబాద్ సైబర్ క్రైమ్ పీఎస్ కు తరలించారు. దుబ్బాకలో మంత్రి కొండా సురేఖ,ఇతర ఎమ్మెల్యే సమక్షంలో గత నెల 26న షాది ముబారక్ చెక్కుల పంపిణీ లో తులం బంగారం హామీ ఏమైందని సోషల్ మీడియాలో మహేష్ ప్రశ్నించాడు. ఈ నెల 3న సైబర్ క్రైమ్ పోలీసులకు ఎంపీ రఘునందన్ రావు పిర్యాదు చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురిపై అయన ఫిర్యాదు చేసారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణుల అరెస్టు జరిగాయి. అనుమల్ల మహేష్ జగిత్యాల జిల్లా అల్లిపూర్ గ్రామం

## ఆర్టీసీ కి దసరా ధమాకా




**వరంగల్ పెన్ పవర్::** వరంగల్ రీజియన్ లో ఆర్టీసీకి రికార్డ్ స్థాయిలో ఆదాయం వచ్చింది. అక్టోబర్ 01 నుండి 14 వరకు 28.99 లక్షల రూపాయల ఆదాయం చేకూరింది. వరంగల్ రీజియన్ పరిధిలో కేవలం 14 రోజుల్లో ఇంత రికార్డు స్థాయి ఆదాయం ఇదే ప్రథమమని అధికారులు అంటున్నారు. వరంగల్ రీజియన్ లోని తొమ్మిది డిపోల పరిదిలో 850 ప్రత్యేక బస్సులు నడిపారు.

## భారీగా మద్యం అమ్మకాలు

**వరంగల్ పెన్ పవర్:** వరంగల్ జిల్లాలో దసరాకు రికార్డు స్థాయిలోమద్యం అమ్ముడుపోయింది. 142 కోట్లతో ఎక్సైజ్ ఖజానకు వరంగల్ జిల్లా రికార్డ్ తీసుకొచ్చింది. గత ఎడాది దసరాకు 94 కోట్ల ఆదాయం మాత్రమే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 294 వైన్స్,134 బార్లు వున్నాయి. దసర పండుగకు 1,29,740 మద్యం కాటన్లు అమ్మకం జరిగింది. 2,53,666 బీర్ల కాటన్లు అమ్మాకాలుగా వరంగల్ మందు ప్రియులు రికార్డు కొట్టేసారు.

## కెమికల్ కంపెనీ కి వ్యతిరేకంగా ధర్నా

**బీబీనగర్ పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలో ఎంఎస్ఎన్ కెమికల్ కంపెనీ గత కొన్ని సంవత్సరాలుగా బీబీనగర్ ఉందని దాని నుండి వెలువడే విష కాలుష్యం వల్ల బీబీనగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారనిప్రజలుఅంటున్నారు. ఫ్యాక్టరీ నుండి వెలువడే విషపోగా ,వ్యర్థ పదార్థాలు, భూమిలోకి వదలడం వల్ల భూమిలోని నీరు కలుషితం అవుతుందని ఆ నీరు తాగడం వల్లప్రజలుక్యాన్సర్ బారినపడుతున్నారని అంతేకాకుండా చర్మవ్యాధులు మహిళలకు గర్భ స్రావాలు జరుగుతున్నాయని అంటున్నారు. ఫ్యాక్టరీ నుండి ఎవడే పొగ వల్ల ప్రజలకు చర్మవ్యాధులు ఊపిరితిత్తులు పాడైతున్నాయని ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారని ప్రజలు అంటున్నారు. ప్రజలు కొన్ని రోజులుగా కంపెనీ ఎదుట ధర్నాలో నిర్వహించిన అధికారుల్లో చలనం లేదని అంతేకాకుండా ఫ్యాక్టరీకి సంబంధించినయాజమాన్యం స్పందించకపోవడం చాలా బాధాకరమని అంటున్నారు. బీబీనగర్ లో ఎన్నో కెమికల్ కంపెనీలు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# ట్యాంపరింగ్ సాధ్యం కాదు..

## క్లారిటీ ఇచ్చిన సీఈసీ రాజీవ్‌కుమార్




**న్యూఢిల్లీ, అక్టోబరు 15, పెన్ పవర్:** మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలవేళ ఈవీఎం లపై దుమారం మొదైలంది.. హర్యానా ఎన్నికల ఫలితాల అనంతరం ఈవీఎంలపై కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తంచేస్తోంది. బ్యాలెట్ ఎన్నికల కోసం పట్టుబట్టాలంటూ కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.. అయితే.. ఈవీఎం లపై అనుమానాలను కొట్టిపారేసిన సీఈసీ రాజీవ్‌కుమార్.. కాంగ్రెస్ ఆరోపణలపై స్పందించారు. మహారాష్ట్ర, జార్ఖండ్, దేశవ్యాప్తంగా ఉప ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన సీఈసీ రాజీవ్ కుమార్.. తమపై నిందలు అర్థరహితం అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈవీఎంల ట్యాంపరింగ్, ఎగ్జిట్ పోల్స్‌పై సీఈసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎగ్జిట్‌పోల్స్‌కు శాస్త్రీయత లేదని.. ఎగ్జిట్‌పోల్స్ కేవలం అంచనాలు మాత్రమేనంటూ సీఈసీ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఎగ్జిట్‌పోల్స్ ప్రజలను గందరగోళ పరుస్తున్నాయని.. వీటిలో ఎన్నికల సంఘం ప్రమేయం ఉండదంటూ స్పష్టంచేశారు. ఎగ్జిట్‌పోల్స్ ప్రకటనలో స్వీయనియంత్రణ అవసరమన్న సీఈసీ.. ఎగ్జిట్‌పోల్స్ ఆధారంగా తమపై నిందలు వేయడం అర్థరహితమన్నారు. ఈవీఎంలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనని.. సీఈసీ మండిపడ్డరా?. ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యమని.. 6 నెలల ముందే ఈవీఎం మిషన్లను పరిశీలిస్తామని పేర్కొన్నారు. పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే ఈవిఎంలు ఉపయోగిస్తామని సీఈసీ పేర్కొన్నారు. పోలింగ్‌కు 5రోజుల ముందే బ్యాటరీలు అమరుస్తామని.. మూడెంచల భద్రత మధ్య ఈవీఎంలు ఉంటాయన్నారు. నచ్చని ఫలితాలు వచ్చినప్పుడే ఈవీఎంలపై విమర్శలు చేస్తున్నారని.. ఈవీఎంలలో బ్యాటరీలు ఒకేసారి ఉపయోగిస్తామని వివరించారు.. ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యమంటూ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ తోపాటు.. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన 15-30 నిమిషాలలోపు టీవీ ఛానెల్‌లలో చూపించిన ముందస్తు ట్రెండ్‌లను కూడా నమ్మవద్దని సీఈసీ రాజీవ్ కుమార్ సూచించారు. 9.30 తర్వాత అసలైన ట్రెండ్స్ వెలువడతాయని పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ కారణంగా వక్రీకరణ, స్వీయ ఆత్మపరిశీలన అవసరం అంటూ పేర్కొన్నారు.కాగా.. హర్యానాలో ఓటమి షాక్ నుంచి కోలుకోలేకపోతున్న కాంగ్రెస్, ఇప్పుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై మరింత ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్‌నేత రషీద్ అల్వీ సంచలన ఆరోపణలు చేశారు.

ఇజ్రాయెల్‌కు, మోదీకి, ఇంఓకి లింక్ పెట్టి, కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ పొలిటికల్ బాంబింగ్ చేశారు. ఈవీఎం టెక్నాలజీలో ఇజ్రాయెల్‌కు మంచి నైపుణ్యం ఉందని, ప్రధానికి ఇజ్రాయెల్‌తో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. ఈవీఎంల ఆట ఎక్కడినుంచైనా ఆడవచ్చునీ, ఎన్నికల ముందే బీజేపీ ఇదంతా చేస్తుందని రషీద్ అల్వీ అనుమానం వ్యక్తం చేశారు. కాగా.. కాంగ్రెస్ ఆరోపణలకు కేంద్ర ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. ఈవీఎంలపై వివరణ ఇచ్చిన కేంద్ర ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్.. ఈవీఎంలలో లోపాలు లేవనీ, 100శాతం సేఫ్ అని చెప్పారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్ ఆరోపణలకు బీజేపీ నేత షెహజాద్ పూనావాలా కౌంటర్ ఇచ్చారు. ఎన్నికలకు ముందే ఓటమిని కాంగ్రెస్ అంగీకరించిందని పూనావాలా వ్యాఖ్యానించారు. పేజర్లలా ఈవిఎంలను హ్యాక్ చేయవచ్చని కాంగ్రెస్ అంటోందని తప్పుబట్టారు.. తెలంగాణ, కర్నాటకల్లో గెలిచినపుడు మాత్రం ఇంఓల మీద కాంగ్రెస్ ఆరోపణలు చేయలేదన్నారు.ఓటమి అంచున నిలబడిన కాంగ్రెస్, తమ నాయకుడు రాహుల్‌ను కాపాడటానికే ఈవిఎంలపై నిందలేస్తోందని పూనావాలా విమర్శించారు.

# ఏం జరుగుతోంది... లోపం ఎక్కడా...



**విజయవాడ, అక్టోబరు 16, పెన్ పవర్:** వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక అంశంపై చాలా దుమారం రేగింది. రాష్ట్రం మొత్తం ఒకే కంపెనీకి కాంట్రాక్టులు ఇవ్వడం దగ్గర నుంచి చివరికి ఆ కాంట్రాక్ట్ కంపెనీ ప్రభుత్వానికి డబ్బులు చెల్లించకుండా వెళ్లిపోవడం వరకూ చాలా ఆరోపణలు వచ్చాయి. అదే సమయంలో ఇసుక బంగారం అయిపోయింది. ఒక్కో లారీ ఇసుక యాభై వేలు దాటిపోయిందన్న ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణల్ని టీడీపీ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. తాము వస్తే ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తెస్తామని ప్రకటించారు. అనుకన్నట్లుగానే తెచ్చారు. కానీ విమర్శలు మాత్రం ఆగడం లేదు. అప్పుడు వైసీపీపై .. ఇప్పుడు టీడీపీపై వస్తున్నాయి.

ఏపీలో ఇసుక దొరకడం లేదని ఉచిత ఇసుక పేరుతో ప్రజల్ని దోపిడీ చేస్తున్నారని తమ హయాంలోనే చాలా తక్కువకు ఇసుక వస్తోందని వైసీపీ నేతలు అంటున్నారు.మాజీ సీఎం జగన్ కూడా ఈ అంశంపై ఆరోపణలు చేస్తూ సుదీర్ఘమైన ట్వీట్ పెట్టారు. ప్రతి రోజూ ఇసుక అంశంపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు.

ఇసుక ఉచితమే కానీ రవాణా చార్జీలు, సీవరేజీ కట్టాల్సిందే !

ఉచిత ఇసుక అంటే ఇంటికి తీసుకొచ్చి ఇస్తారన్నట్లుగా వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారని .. లోడింగ్, అన్ లోడింగ్ , రవాణా ఖర్చులు ఎవరికి ఇసుక కావాలో వారే భరించాలని ప్రభుత్వం ఓంటింది. ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తోంది. కానీ దాన్ని లారీలోకి లోడ్ , అన్ లైడ్ చేయడానికి, ఆ లారీని తమ ఇంటి వరకూ తీసుకెళ్లడానికి అయ్యే రవాణా ఖర్చు మాత్రం వినియోగదారుడే భరించాలి. ఇసుక రవాణా దూరాన్ని బట్టి ఖర్చు పెరుగుతుంది. తమకు ఎంత దగ్గరగా ఉన్న స్టాక్ పాయింట్ల దగ్గర నుంచి ఇసుక తీసుకుంటే

వినియోగదారులకు అంత తక్కువ అవుతుంది. ప్రభుత్వ వెబ్ సైట్‌లో ఉన్న దానిప్రకారం టన్నుకు కూలీ, రవాణా ఖర్చులు టన్నుకు ఇం ధర అని ఖరారు చేశారు. ప్రభుత్వం పూర్తిగా ఈ మొత్తాన్ని పక్కా బిల్లు ఇచ్చి ఆన్ లైన్‌లోనే తీసుకుంటోంది. అదనంగా ఎక్కడా ఒక్కరూపాయి వసూలు చేసే ప్రైవేటు వ్యక్తులు ఉండరని చెబుతున్నారు. వైసీపీ హయాంలో స్టాక్ పాయింట్లు మొత్తం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయని . అనధికారికంగా బిల్లుల ద్వారా ట్రాక్టర్ ఇసుకకు ఇరవై వేల వరకూ వసూలు చేసేవారని అంటున్నారు. ఇప్పుడు అది వెయ్యి రూపాయలకే వస్తోందని చెబుతున్నారు. పైగా కూటమి ప్రభుత్వం అన్నీ చట్టబద్ధంగా చేస్తోందని ఇష్టం వచ్చినట్లుగా తవ్వకాలకు అవకాశం కల్పించడం లేదని చెబుతోంది. గతంలో జరిగినట్లుగా పర్యావరణ విధ్వంసం జరగకుండాచ చూసుకుంటున్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేయవచ్చు కానీ.. ఇసుక విషయంలో ప్రజల ఇబ్బందులు తీరిపోయాయని నిర్మాణ కార్యకలాపాలు ఊపందుకుని కూలీలకు ఉపాధి పెరగడమే సంకేతమనిటీడీపీ నేతలు చెబుతున్నారు.

# తెలంగాణలో రాడార్ రాజకీయం....

**హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్:** తెలంగాణలో దామగుండం నేవీ రాడార్ స్టేషన్ కథ చాలా పెద్దదే. అయితే ఈ రాడార్ స్టేషన్ వద్దే వద్దు అని బీఆర్ఎస్ వాదిస్తోంది. సముద్రమే లేని తెలంగాణలో అసలు నేవీ రాడార్ స్టేషన్ అవసరమా? అడవిని నరికి కట్టడం ఎంత వరకు కరెక్ట్? రేడియేషన్ తో జనమంతా ఏమైపోవాలి? ఇలాంటి ప్రశ్నలను గత పదేళ్లు అధికారంలో ఉండి అన్ని అనుమతులు ఇచ్చిన వారు ప్రశ్నిస్తున్న మాట. తీరా కథ క్లైమాక్స్ కు వచ్చే సరికి మాత్రం ప్లేట్ ఫిరాయించడమే అసలు ట్విస్ట్. ఏదో జరగరానిది జరిగిపోతోందన్న సీన్ క్రియేట్ చేసే పనిలో బిజీగా ఉన్నారు గులాబీ నేతలు.దామగుండం నేవీ రాడార్ స్టేషన్ నమూనా ఇది. అడవికి పెద్దగా నష్టం లేకుండా.., పల్లెలను, జనాన్ని డిస్టర్బ్ చేయకుండా వస్తున్న ప్రాజెక్ట్ ఇది. కానీ ఏదో జరగరానిది జరిగిపోతోందని బీఆర్ఎస్ నేతలు వాదనలు వినిపిస్తున్నారు. అడ్డుకుంటాం, పోరాటాలు చేస్తాం.. తిరగబడుతాం అని డైలాగ్ లు కొడుతున్నారు. ఇక్కడే అసలు ఇంట్రెస్టింగ్ పాయింట్ ఉంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ రెండూ కంప్లీట్ అపోనెంట్స్. ఇక్కడ జాగ్రత్తగా గమనిస్తే కేవలం పొలిటికల్ మైలేజ్ కోసం అయితే గనుక కాంగ్రెస్ ప్రభుత్వం నేవీ రాడార్ స్టేషన్ కు నో చెప్పేయాలి. మాకు వద్దే వద్దు అని తెగేసి చెప్పాలి. కానీ అలా జరగలేదు. ఎందుకంటే ఇక్కడ దేశ ప్రయోజనాలు ముఖ్యం. అలాగే రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగకుండా చూసుకోవడం ముఖ్యం. అందుకే సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ రాజకీయాలను పూర్తిగా పక్కన పెట్టి దామగుండం నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై చొరవ తీసుకున్నారు. కానీ ఆశ్చర్యంగా గత పదేళ్లలో అన్ని రకాల అనుమతులు ఇచ్చి, జీవోలు రిలీజ్ చేసిన బీఆర్ఎస్ నేతలే ఇప్పుడు రాజకీయం చేసే పనిలో ఉన్నారు. సో ఇక్కడ దూద్ కా దూద్, పానీకా పానీ ప్రజలందరూ తెలుసుకోవాల్సిన పాయింట్ దామగుండం విషయంలో రాజకీయం చేయాలనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికే మొదటి ఆప్షన్ ఉండేది. కానీ ప్రతీది రాజకీయం చేయడం కరెక్ట్ కాదు. దేశ రక్షణ అవసరాలు కూడా ముఖ్యమే. ఇదే సూత్రంతో కాంగ్రెస్ సర్కారు నేవీ రాడార్ స్టేషన్ కు అనుమతి ఇచ్చింది. ఇప్పుడు అంతటా నడుస్తున్న ట్రెండ్ ఏంటంటే అదీ ఉండాలి. ఇదీ ఉండాలి. అంటే రాడార్ స్టేషన్ అవసరం. అలాగే పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం కూడా అవసరమే. ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ అటు నేవీ, ఇటు రాష్ట్ర అటవీ శాఖ పక్కాగా రాడార్ స్టేషన్ కు ప్లానింగ్ చేశాయి. డిజైన్ చూస్తేనే మ్యాటర్ చాలా వరకు అర్థమవుతుంది కూడా.దామగుండంపై ఒకసారి బీఆర్ఎస్ వెర్షన్ చూద్దాం. దామగుండం ప్రాజెక్టుకు దశలవారీగా అనుమతులు ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే. కానీ ఇప్పుడు హఠాత్తుగా ప్లేట్ మార్చేశారు. కేటీఆర్ చెబుతున్న విషయాలు ఏంటంటే రాడార్ ఏర్పాటుతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నానరు. 2,900 ఎకరాల అటవీ ప్రాంతంలో 12 లక్షల చెట్లను నేలమట్టం చేయబోతున్నారన్నారు. జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని తెలంగాణలోనే




ఎందుకు నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు. మూసీ పరిరక్షణ అని చెప్తున్న సీఎం ఆ మూసీనే ప్రమాదంలోకి నెట్టే ప్రాజెక్ట్‌కు ఎందుకు అంగీకరించారో చెప్పాలంటున్నారు. రేడియేషన్ అంటున్నారు. ఇంకా ఏవేవో చెబుతున్నారు. అయితే గత పదేళ్లలో దశలవారీగా అనుమతులు ఇచ్చినప్పుడు ఇవేవీ గుర్తుకు రాలేదా.. ఇది నెంబర్ వన్ పాయింట్. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి పనికి అడ్డు తగిలేలా రాజకీయం చేసే పని పెట్టుకున్నారా..? అయితే ఈ ప్రశ్నలన్నిటికీ జవాబులు ఇస్తోంది ప్రభుత్వం.కాబట్టి ఇప్పుడు ప్రశ్నలు సంధిస్తున్న వారికి జవాబులు కూడా రెడీగా ఉన్నాయి. చెట్లు నాశనమవుతున్నాయని, సెన్సిటివ్ జోన్ అని ఏవేవో చెబుతున్నారు. కానీ అలాంటిదేమీ లేదని అటు అటవీ అధికారులు, ఇటు నేవీ ఆఫీసర్లు చెబుతున్న మాట. నిజానికి నేవీ అధికారులు ప్రతి విషయాన్ని లిఖితపూర్వకంగా చెబుతూ వస్తున్నారు. తెలిసి తెలిసి పర్యావరణాన్ని పణంగా పెట్టే పని ఎవరూ చేయరు. అయితే నష్టం తీవ్రత ఎక్కువ లేకుండా చేయడమే ఇక్కడ అసలు పాయింట్. ఓ టౌన్ షిప్ ఏర్పాటవుతుంది. హాస్పిటల్స్, స్కూల్స్ వస్తాయి. లోకల్ గా ఉండే వాళ్లకూ అందులో అవకాశాలు కల్పిస్తారు. దీంతో స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయిదేశ ప్రయోజనాల కోసం నిర్మితమవుతున్న ప్రాజెక్ట్ ఇది. ఎవరినో ఇబ్బంది పెట్టడం గానీ, ఏవో ప్రయోజనాల కోసమో గానీ జరుగుతున్నది కాదు. అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడం వేరు. ఏదో జరిగిపోతోందని ఊహించుకుని రాజకీయం చేయడం వేరు అంటున్నారు. అటు పర్యావరణ వేత్తలు కూడా ఈ ప్రాజెక్ట్ గురించి జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

## నాలుగు ఇళ్లల్లో చోరీ

**బోధన్ పెన్ పవర్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పళ్ళు ప్రాంతంలో నాలుగు ఇళ్లల్లో చోరీ జరిగింది.. ఇళ్లలో దొంగతనానికి పాల్పడ్డారు,రెండు ఇళ్లలో ఏమి దొరకలేదు,నీ లో ఇంట్లో 50 వేలు పోయాయని కుటుంబయజమని తెలిపారు. బోధన్ పట్నం ఆచన్ పల్లి లోని శ్రీనివాస్ నగర్ కాల కాలనిలో ఉంటున్న వడ్ల వ్యాపారి వెంకటేశ్వర రావు 50 లక్షలు తీసుకు వచ్చి ఇంట్లో ఉంచారని అతనికి హైద్రాబాద్ లో పెండ్లి ఉండటంతో నిన్న మధ్యాహ్నం వెళ్లి తిరిగి ఈరోజు ఉదయం 3 గంటల ప్రాంతంలో ఇంటికి రాగ తన ఇంట్లో దొంగలు పడ్డారని తెలుసు కొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్లుస్ టీమ్ వచ్చి గాలింపు చేపట్టారు.

## చెరువులో మహిళా మృతదేహం

**ఖమ్మం పెన్ పవర్:** ఖమ్మం జిల్లా కల్లూరు మండల కేంద్రంలో ఓ చేపల చెరువులో గుర్తు తెలియని మహిళా మృతదేహం కలకలం రేపింది. కల్లూరు టౌన్ పరిధిలోని పుల్లయ్య కుంట చెరువులో గుర్తుపట్టని విధంగా పూర్తిగా కుళ్లిపోయిన మహిళా మృతదేహం స్థానికులు గుర్తించారు.దీనితో భయాందోళనతో పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చెరువులో వున్న మృతదేహాన్ని వెలికి తీయించారు.ఇటీవల మిస్సింగ్ కేసులు పరిశీలించి గుర్తిస్తామని కల్లూరు ఏసిపి రఘు తెలిపారు..

## దళిత, అగ్ర కులాల ఘర్షణ

**భైంసా పెన్ పవర్:** భైంసా మండలంలోని సిరాల గ్రామంలో మంగళవారం దళిత, అగ్ర కులాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. భాదితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో దళిత కుటుంబాల మధ్య చిన్న పంచాయతి ఏర్పాటు చేశారు అందులో ఒకరు గ్రామంలోని అగ్ర కులస్తులకు ఫోన చేయగా వారు రావడంతో ఎందుకు మా పంచాయతికి వచ్చారని ఇరువురు గోడవ పడడంతో..... ఆ గోడవ ఒకరినొకరు కోట్టుకోనేవరకు వెళ్ళింది. ఈ గోడవలో దళిత మహిళలకు గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విచారణ చేస్తున్నమని పోలీసులు తెలిపారు.

## ప్రమాదవశాత్తు జవాను కు బుల్లెట్ గాయాలు



**బీజాపూర్:** ఛత్తీస్ గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా సిల్గర్లో సిఆర్పిఎఫ్ జవాన్ కి బుల్లెట్ గాయాలు తగిలాయి. ప్రమాదవశాత్తు తన రైఫిల్ ట్రిగ్గర్ నొక్కడం వల్ల గాయాలు అయ్యాయి. బుల్లెట్ పొట్టలోకి దూసుకెళ్లింది. క్షతగాత్రుడిని మెరుగైన చికిత్స కోసం రాయ్పూర్కు తరలించారు. 50 బెటాలియన్కు చెందిన ముఖేష్ ఓరాన్. ప్రస్తుతం బీజాపూర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. విషయాన్ని ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు. మోటార్ సైకిల్పై సెర్చ్ ఆపరేషన్ కి వెళ్ళగా ఘటన జరిగింది.

## సత్తుపల్లిలో అడిషనల్ కలెక్టర్ పర్యటన

**ఖమ్మం:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి డివిజన్ లో అడిషనల్ కలెక్టర్ శ్రీజ పర్యటించారు. పర్యటనలో భాగంగా సత్తుపల్లి పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిని అడిషనల్ కలెక్టర్ శ్రీజ తనిఖీ చేశారు.హాస్పిటల్ లోని పలు విభాగాలను సందర్శించి రికార్డ్ లను పరిశీలించారు. రోగులకు మందులు ఇచ్చే ఫార్మసీ, ఒపి, పెసెంట్ డేటా ఎంట్రీ, ప్రసూతి వార్డ్, తదితర విభాగాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు.

వార్డులలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, ఆసుపత్రిలో అందుతున్న సేవలు సౌకర్యాలు, వైద్య సదుపాయాల అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

## హైదరాబాద్‌లో అతిపెద్ద అండర్‌పాస్



**హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్::** ప్రపంచ పటంలో హైదరాబాద్‌కు ఉన్న స్థానం ప్రత్యేకం. హైదరాబాద్ కూడా రోజురోజుకూ అదే స్థాయిలో పేరుప్రఖ్యాతలు సాధిస్తోంది. అలాగే.. అదే స్థాయిలో విస్తరిస్తోంది కూడా. పల్లెల నుంచి నిత్యం మహానగరానికి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. సిటీ జనాభా ఏటా అమాంతం పెరుగుతోంది. అయితే.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా జీహెచ్ఎంసీ సైతం సదుపాయాలు కల్పిస్తోంది. సరికొత్త పద్ధతులను అవలంబిస్తోంది. ప్రజలకు ఇబ్బందులు రాకుండా వినూత్న ప్రయోగాలకు దిగుతోంది. ఇప్పటికే నగర ప్రజల కోసం మెట్రోను, ఫ్లై ఓవర్లను అందుబాటులోకి తీసుకు రాగా.. మరో కొత్త ఆలోచనకు తెరతీసింది.హైదరాబాద్ అంటేనే ట్రాఫిక్ కష్టాలు. ఇక వర్షాకాలం వచ్చిందంటే ఆఫీసు నుంచి ఇంటికి వెళ్లాలంటే పెద్ద టాస్క్. రోజురోజుకూ పెరుగుతున్న జనాభాతోపాటే వాహనాల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. గంటల తరబడి వాహనదారులు ట్రాఫిక్‌లో చుక్కలు చూస్తునారు. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే మెట్రోను అందుబాటులోకి తీసుకొచ్చారు. పలు కొత్త ఫ్లై ఓవర్లను సైతం నిర్మించారు. అయినప్పటికీ ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో ట్రాఫిక్ కష్టాలు తొలగలేదు. ఇంకా పెరుగుతూనే ఉన్నాయి తప్పితే ఏమాత్రం తగ్గలేదు.నగర ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త ఆలోచన చేసింది. ఓఆర్ఆర్ అవతల వైపు అభివృద్ధి పరుగులు పెడుతున్న మహానగరంలో ట్రాఫిక్ బాధలు లేకుండా చేయడానికి రేవంత్ సర్కార్ ఈ దిశగా అద్భుత ఆలోచన చేసింది. అందులో భాగంగా హైదరాబాద్‌లో అతిపెద్ద అండర్‌పాస్ నిర్మించాలని నిర్ణయించింది. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఏరియాల్లో ఈ అండర్‌పాస్‌లు నిర్మించాలని సంకల్పించింది. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ సమీపంలో నిర్మించనున్నారు. అలాగే.. ఐటీ కారిడార్‌ను, ఇటు సికింద్రాబాద్‌ను కలిపే ఈ ప్రాంతంలో నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో ఇక్కడ ఫుల్ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది.హైదరాబాద్‌లోనే అతిపెద్ద అండర్‌పాస్‌గా దీనిని నిర్మించనున్నారు. దీని నిర్మాణం వల్ల కేబీఆర్ పార్క్ చుట్టూ సిగ్నల్ అనేది లేకుండా ప్రయాణం సాగించవచ్చు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 నుంచి కేబీఆర్ పార్క్ మెయిన్ గేటు వైపు సుమారు 740 మీటర్ల వరకు అతిపెద్ద అండర్ పాస్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ అండర్ పాస్ కనుక అందుబాటులోకి వస్తే ఐటీ కారిడార్, ఫిల్మ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలకు ప్రయాణం ఈజీ కానుంది. ఇలా కేబీఆర్ చుట్టూ 7 అండర్ పాస్‌లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ చౌరస్తా వద్ద రూ.192 కోట్లతో రెండు అండర్ పాస్‌లు, ఓ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. దీని వల్ల యూసుఫ్‌గూడ నుంచి వచ్చే వాహనాలు జూబ్లీ చెక్ పోస్ట్ వైపు మళ్లింపబడుతాయి. అదేవిధంగా జూబ్లీ చెక్ పోస్టు నుంచి వచ్చే వాహనాలు ఫ్రీ లెఫ్ట్ ద్వారా యూసుఫ్ గూడ, క్యాన్సర్ హాస్పిటల్ వైపు వెళ్లాల్సిన వాహనాలు అండర్ పాస్ ద్వారా వెళ్లొచ్చు.

## మహారాష్ట్రలో హోరా హోరి తప్పదా

**ముంబై, అక్టోబరు 16, పెన్ పవర్:** ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. 2019 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 105 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పట్లో బీజేపీ, శివసేన కూటమిగా ఎన్నికల్లో పోటీ చేశాయి. శివసేన 56 సీట్లతో రెండో స్థానంలో ఉంది. బీజేపీ–శివసేన కూటమికి వ్యతిరేకంగా కాంగ్రెస్–ఎన్సీపీ కూటమి పోటీ చేశాయి. ఆ సమయంలో ఎన్సీపీ 54 స్థానాలతో మూడో స్థానంలో, కాంగ్రెస్ 44 మంది ఎమ్మెల్యేలతో నాలుగో స్థానంలో నిలిచాయి. అయితే బీజేపీతో కలిసి శివసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఉద్ధవ్ థాకరే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రెండేళ్లలో మహారాష్ట్ర రాజకీయ వర్గాల్లో అనేక రాజకీయ భూకంపాలు సంభవించాయి. మొదట శివసేనలో అంతర్గత తిరుగుబాటు వచ్చింది. 2019లో ఉద్ధవ్ ఠాక్రే భిన్నమైన వైఖరిని అవలంబించి కాంగ్రెస్–ఎన్సీపీతో కలిసి మహా వికాస్ అఘాడీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రి అయ్యారు. అయితే రెండున్నరేళ్ల తర్వాత ఏక్ నాథ్ షిండే ఎంవీపీని వీడి 40 మంది శివసేన ఎమ్మెల్యేలతో కలిసి తిరిగి బీజేపీలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఆ సమయంలో మహాకూటమిలో ఆయనను ముఖ్యమంత్రిగా నియమించారు.ఆ తర్వాత అజిత్ పవార్ కూడా 2023లో మహాకూటమిలో చేరారు. ఏక్ నాథ్ షిండే పార్టీని పూర్తిగా చీల్చి బీజేపీతో కలిసి అధికారంలోకి వచ్చారు. ఈ కారణంగా మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం పడిపోయింది. ఏక్ నాథ్ షిండే ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత అజిత్ పవార్ తిరుగుబాటు తర్వాత ఎన్సీపీలో కూడా చీలిక వచ్చింది. అసలు పార్టీలను చీలిక వర్గాలు దక్కించుకున్నాయి. శివసేన పార్టీ గుర్తు ఇప్పుడు ఏక్ నాథ్ షిండే చేతుల్లో ఉంది. అలాగే ఎన్సీపీ గుర్తు అజిత్ పవార్ వద్ద ఉంది. ఉద్ధవ్ థాకరే, శరద్ పవార్ ఇద్దరూ వేర్వేరుగా పార్టీలను పెట్టుకోవాల్సి వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లోనూ వీరు మంచి ఫలితాలు సాధించారు. మహారాష్ట్రలో ఇప్పుడు రెండు కూటముల మధ్య పోరాటం సాగనుంది. బీజేపీ, శివసేన, ఎన్సీపీలు ఓ కూటమిగా.. కాంగ్రెస్, ఎన్సీపీ శరద్ పవర్, శివసేన ఉద్ధవ్ థాకరే పార్టీ మహా వికాస్ ఆఘాడిగా పోటీ చేయబోతున్నాయి. ఈ రెండు కూటముల పోటీ రసవత్తరంగా ఉండనుంది. కాంగ్రెస్ కూటమితో జత కలిసేందుకు మజ్లిస్ కూడా ఆసక్తిగా ఉంది. గత ఎన్నికల్లో మజ్లిస్ మంచి ప్రభావాన్ని చూపించింది.

## ఇక అమరావతి పరుగులే...



**విజయవాడ, అక్టోబరు 16, పెన్ పవర్:** అమరావతి రాజధానిగా ప్రజలు ఎన్నికల ఫలితాల ద్వారా ఓ స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అయితే ఇప్పుడు అసలు సమస్య గతంలో ప్రభుత్వం అనుకున్న విధంగా అమరావతిని నిర్మించగలదా అని. ఎందుకంటే ఐదేళ్ల పాటు అమరవతి ఎక్కడిదక్కడే ఉంది. అంటే పిచ్చి మొక్కలు పెరిగిపోయి అడవిలా మారిపోయింది. అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే అమరావతిని నిర్వీర్యం అయిపోయింది. మళ్లీ బూడిద నుంచి పైకి లేపాల్సిన బాధ్యత చంద్రబాబుపై పడింది. ఒక్కొక్కటిగా మళ్లీ అమరావతిని ఆయన దారికి తెస్తూ వస్తున్నరు. ముందుగా నిధుల సమస్యను పరిష్కరించుకున్నరు. అమరావతికి అప్పు లేకపోతే నిధులు ఏవైనా ఇప్పటికిప్పుడు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. పదిహేను వేల కోట్లు అందేలా చేస్తామని బడ్జెట్‌లోనే హామీ ఇవ్వడంతో అమరావతికి నిధుల సమస్య దాదాపుగా పరిష్కారం అయింది. ప్రపంచబ్యాంక్‌తో ఒప్పందాలే మిగిలాయి. అడ్వాన్సులు కూడా కేంద్రం మంజూరు చేయనుంది. ఇప్పటికే అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ చివరి దశలో ఉంది. మరో సారి టెండర్లు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించడమే మిగిలి ఉంది. డిజైన్ల కోసం నార్మన్ ఫోస్టర్స్ ను వెనక్కి రప్పిస్తున్నారు. గతంలో అమరావతి అభివృద్ధిలో భాగస్వాములు అయిన వారందర్నీ మళ్లీ సంప్రదిస్తున్నారు. 2014లో అధికారంలకి వచ్చిన తర్వాత టీడీపీ ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ద్వారా 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించింది. 2016లో సింగపూర్ ప్రభుత్వ సాయంతో కొన్ని సంస్థలు కన్సార్టియంగా ఏర్పడి అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ ఇచ్చాయి. సీడ్ క్యాపిటల్ అభివృద్ధికి ముందుకొచ్చాయి. అసెండాస్ సింగ్ బ్రిడ్జ్ అండ్ సెంబ్ కార్ప్ కార్పొరేషన్ సంస్థలు కన్సార్షియంగా ఏర్పడి సీఆర్‌డీఏతో 2017లో ఒప్పందం చేసుకున్నాయి. ఆదాయంలో 52 శాతం వాటా సింగపూర్ కన్సార్షియం తీసుకుంటుంది. మిగిలింది సీఆర్‌డీఏకు దక్కుతుంది. స్టార్టప్ ఏరియా అభివృద్ధి ద్వారా 1.15 లక్షల కోట్ల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి దక్కే అవకాశం ఉంటుందని అంచనా వేశారు. ఏటా 8,000 నుంచి 10,000 కోట్ల రూపాయలు పన్నుల రూపేణా ప్రభుత్వానికి చేరతాయని లెక్కలేశారు. కొన్నిపనులు కూడా చేపట్టారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నారు. దాంతో అమరావతి ఒప్పందాలకు పూర్తిగ ఎండ్ కార్డ్ పడినట్లయింది. ఇప్పుడు తిరిగి కూటమి ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వ సాయంతో తిరిగి సీడ్ క్యాపిటల్ అభివృద్ధి చేయాలని సీఆర్డీయే సమావేశంలో చర్చించారు. అయితే అప్పట్లో ఈ ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించిన అప్పటి ఈశ్వరన్ ఇప్పుడు అవినీతి ఆరోపణలతో జైలుకు వెళ్లారు. ప్రభుత్వాల్లో నిలకడ లేకపోవడం వల్ల మరోసారి సింగపూర్ అమరావతిక ఒప్పందానికి వస్తుందన్న గ్యారంటీ లేదు. కానీ ఒప్పించాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. సింగపూర్ కన్సార్షియం కూడా వెనక్కి వస్తే అమరావతిని పూర్తి స్థాయిలో పట్టాలెక్కించినట్లే అనుకోవచ్చు.

## సూపర్ హిట్ జోడి.....

**అమరావతి, అక్టోబరు 16, పెన్ పవర్:** ఒకరేమో సీఎం.. మరొకరేమో డిప్యూటీ సీఎం.. వారిద్దరి లక్ష్యం ప్రజాసంక్షేమ పాలన సాగించడమే. అయితే ఒకరిది సుధీర్ఘ రాజకీయ చరిత్ర.. మరొకరిది అందుకు భిన్నమైనా ఊహించని రీతిలో రాజకీయ రంగప్రవేశం చేసి, సక్సెస్ అయ్యారు. అంతవరకు ఒకే కానీ.. అనతి కాలంలోనే డిప్యూటీ సీఎంగా ప్రజల మన్ననలు పొందడమే కాక, ఏకంగా పల్లెలను అభివృద్ధి బాటలో పయనింపజేసేందుకు భారీ ప్రణాళిక రూపొందించారు ఆయన. అందుకు సీఎంగా సుధీర్ఘ అనుభవం గల ఆ నేత.. తన ప్రభుత్వంలో భాగమైన డిప్యూటీ సీఎంకు అభినందనలు తెలిపారు. ఇంతకు అభినందించిన సీఎం చంద్రబాబు అయితే.. అభినందనలు అందుకున్న వారు ఎవరో మళ్లీ ప్రత్యేకంగా చెప్పాలా.. ఆయనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక.. పాలనా పరమైన అంశాలపై డిప్యూటీ సీఎం పవన్ అనతికాలంలోనే పట్టు సాధించారు. అంతేకాదు తనకు అప్పగించిన అటవీ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై పూర్తి అవగాహనతో అడుగులు వేస్తున్నారు పవన్. అందుకే కాబోలు తొలుత విస్తృత సమావేశాలు నిర్వహించి, తన శాఖల స్థితిగతులు అన్నీ తెలుసుకున్నారు. ఇక మంత్రిగా రంగంలోకి దిగిన తొలిసారే.. రాష్ట్రవ్యాప్త పల్లెపండుగకు పవన్ పిలుపునిచ్చారు. ఈనెల 14 నుండి 20వతేదీ వరకు అన్ని పంచాయతీలలో పంచాయతీ వారోత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు.పండుగ అంటే మామూలు పండుగ కాదు వేల కోట్ల రూపాయలతో గ్రామాల అభివృద్ధి బాటకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే పల్లె పండుగ అన్ని గ్రామాలలో విజయవంతంగా సాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 13,326 గ్రామాలలో మొత్తం 30 వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పంతో రూ.4,500 కోట్లు ఖర్చు చేసి.. పల్లెలకు వెలుగులు నింపనున్నారు. అంతేకాదు జాబ్ కార్డు ఉన్న ఏ ఉపాధి హామీ కూలీ కూడా ఖాళీగా ఉండరాదన్నది కూడా పవన్ లక్ష్యం. అందుకే గ్రామసభలు నిర్వహిస్తూ.. ఎక్కడికక్కడ అభివృద్ధి ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నారు అధికారులు.ఇలా పవన్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతంగా సాగుతోంది. అంతే ప్రజా స్పందన కూడా వస్తోంది. అందుకే కాబోలు సుధీర్ఘ రాజకీయ చరిత్ర గల సీఎం చంద్రబాబు తాజాగా ప్రకటన విడుదల చేశారు. పవన్ ను అభినందిస్తూ.. రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పల్లెల్లో సంతోషాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పేందుకు చాలా సంతోషిస్తున్నానంటూ చంద్రబాబు ప్రకటించారు. అయితే పవన్ మాత్రం తన సినిమా డైలాగ్ మాదిరిగా.. తగ్గేదెలే అంటూ తనదైన స్టైల్ లో పాలనా అంశాలపై దృష్టి సారించి దూసుకుపోతున్నారు.

# మూగబోయిన సిరిసిల్ల టెక్స్ టైల్ పార్క్



**కరీంనగర్, అక్టోబరు 16, పెన్ పవర్:** సిరిసిల్లలో పవర్ లూమ్ పరిశ్రమ మూగబోయింది. టెక్స్ టైల్ పార్క్ బంద్ అయింది. సాంచల చప్పుడు ఆగిపోవడంతో నేతన్నల బతుకు భారంగా మారింది. వస్త్ర సంక్షోభంతో ఉపాధి లేమి వల్ల నేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆగిన ఆ'దారానికి' చేయూత కరువై సిరిసిల్ల ఉరిశాలగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వస్త్ర సంక్షోభంతో టెక్స్ టైల్ పార్క్ బాలారిష్టాలను ఎదుర్కొంటూ మూతపడడంతో నేతన్నల బతుకులు బజారునపడి పుట్టెడు కష్టాలను అనుభవిస్తున్నారు.నేతన్నలకు నిలయమైన సిరిసిల్ల నేడు వస్త్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఏడు వేల మంది నేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు 20 ఏళ్ల క్రితం 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తొలిసారిగా సిరిసిల్ల సమీపంలోని బద్దెనపల్లి శివారులో 65 ఎకరాల్లో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారు. 56 యూనిట్లలో మొదలైన టెక్స్ టైల్ పార్క్ 2009 వరకు 88 యూనిట్లకు చేరుకుని ఎంతో మందికి ఉపాధి కల్పించింది. దినదినం దిగజారిపోయి బాలారిష్టాలను ఎదుర్కొంటూ చివరకు పాతిక యూనిట్లకే పరిమితమై ప్రస్తుతం పనిచేయని పరిస్థితి ఏర్పడింది. గతంలో టెక్స్ టైల్ పార్క్ లోని యూనిట్లకు 50 శాతం సబ్సిడీపై విద్యుత్ సప్లై చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి మంత్రి కేటీఆర్ చొరవతో విద్యుత్ రాయితీని రీయింబర్స్మెంట్ గా అందించారు. ప్రస్తుతం సబ్సిడీ లేక పెరిగిన విద్యుత్ ఛార్జీలతో నేసిన గుడ్డకు గిరాకీ కానరాక ప్రభుత్వ ఆర్డర్స్ రాక ఆర్థిక ఇబ్బందులతో పరిశ్రమను ఈనెల 6 నుంచి బంద్ చేశారు. వస్త్ర పరిశ్రమ బంద్ కావడం ఈ సంవత్సరం ఇది రెండోసారి. ప్రస్తుతం పరిశ్రమ మూగబోయి పది రోజులు అవుతున్నా పట్టించుకునే వారు కానరాగ ఎప్పుడు తెరుచుకుంటుందో తెలియక నేతన్నలు ఆందోళన చెందుతున్నారు.సిరిసిల్ల టెక్స్ టైల్ పార్క్, పవర్ లూమ్ పరిశ్రమపై ఏడు వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. టెక్స్ టైల్ పార్క్ బంద్ తో 1500 మంది, పవర్ లూమ్ పరిశ్రమ నడవక మరో ఐదు వేల మంది ఉపాధి కోల్పోయారు. వారి బతుకులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. పని చేస్తేనే పూట గడిచే పరిస్థితిలో ప్రస్తుతం పదిరోజులుగా వస్త్ర పరిశ్రమ బంద్ కావడంతో చేసేందుకు పని లేక వేరే పని చేయలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బతుకమ్మ దసరా పండుగ రోజున నేత కార్మిక కుటుంబాలు పస్తులుండే పరిస్థితులు ఏర్పడ్డాయి. చేతినిండా పనిలేక కడుపునిండా తిండి తినలేక దీనావస్థలు ఎదుర్కొంటున్నారు. కార్మిక కుటుంబాలను కదిలిస్తే కన్నీటి పర్యంతం అవుతూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు.ఆర్డర్ లు ఇచ్చి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు. గతంలో బతుకమ్మ చీరల ఆర్డర్స్ తో చేతి నిండా పని దొరికి పండుగను ఘనంగా జరుపుకున్నామని ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో పండుగ కూడా సరిగ్గా జరుపుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పవర్ లూమ్ పరిశ్రమ బంద్ తో కొందరు బీడీలు చేస్తూ ఉపాధి పొందుతుండగా మరికొందరు దినసరి కూలీలుగా మరి పని చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఆదుకుంటేనే తమకు బతుకు దెరువు, లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన చెందుతున్నారు.సిరిసిల్లలో వస్త్ర సంక్షోభానికి నేత కార్మికుల ఆర్థిక ఇబ్బందులకు అనేక కారణాలు ఉన్నాయి. అమలుకు నోచుకోని పాలకుల హామీలు, అధికారుల అనాలోచిత విధానాలు నేతన్నల బతుకులను ఆగం చేస్తున్నాయి. వస్త్ర పరిశ్రమలో మూడు అంచెల విధానం నేత కార్మికుల బతుకులను దుర్భరం చేస్తుంది. యాజమాని, ఆసామి, వర్కర్ మూడంచెల విధానం ఉండడంతో ప్రభుత్వం ఏ సహాయం చేసిన యాజమాని, ఆసామికే చెందుతుంది. రోజంతా మగ్గంపై పని చేసే వర్కర్ నేత కార్మికుడికి చేరడం లేదు. ముడి సరుకులు యాజమాని కొనుగోలు చేసి ఆసామికి అప్పగిస్తాడు. ఆసామి మరమగ్గాలపై నేత కార్మికులతో గుడ్డను నేయిస్తాడు. అలా నేస్తే పాలిస్టర్ గుడ్డకు మీటర్ కు రూపాయి నుంచి రుపాయి 20 పైసలు, కాటన్ గుడ్డకు మీటర్ కు రూ. 1.60 పైసల నుంచి రెండు రుపాయల వరకు కార్మికుడికి చెల్లిస్తారు. రెక్కల కష్టం పైనే కార్మికుల బతుకులు ఆధారపడి ఉంటాయిపరిస్థితుల్లో వర్కర్ నే ఓనర్ చేసేలా ప్రభుత్వం చేయుతనిచ్చి నాలుగు మగ్గాలు కొనుక్కొని నడిపించుకునేలా సహకరిస్తే కార్మికుల బతుకులు బాగుపడతాయంటున్నారు కార్మిక సంఘాల ప్రతినిధులు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఏ సహాయం చేసిన అది యాజమానికి, ఆసామికి చెందుతుందే తప్ప కార్మికుడికి గోరంత కూడా దక్కడం లేదంటున్నారు. ఈ పరిస్థితి పోవాలంటే వర్కర్ టూ ఓనర్ సిస్టమ్ అమలు చేసి కార్మికులు స్వంతంగా పవర్ లూమ్స్ ఏర్పాటు చేసుకునేలా వంద కోట్లు కెటాయించాలని కోరుతున్నారు.ఏడేళ్ళుగా బతకమ్మ చీరలతో సిరిసిల్ల నేత కార్మికులకు చేతినిండా పని దొరికి ఇబ్బంది లేకపోయింది. కానీ, ఈసారి బతుకమ్మ చీరలు లేక ప్రభుత్వ ఆర్డర్స్ విరివిగా రాకపోవడంతో పవర్ లూమ్ పరిశ్రమ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు వస్త్ర సంక్షోభంతో పవర్ లూమ్ పరిశ్రమ బంద్ పాటిస్తుండగా మరో వైపు కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ కేంద్రంగా యారన్ డిపో మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన మరమగ్గాల పరిశ్రమలోని నేతన్నలకు పెట్టుబడిదారులపై ఆధారపడకుండా నేరుగా ఉపాధి లభిస్తుంది. యారన్ డిపోకు 50 కోట్ల నిధులు మంజూరు చేసింది. యారన్ డిపోకు తొలి అడుగు పడడంతో దాదాపు 30 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేరినప్పటికి... అది ఎప్పుడు వినియోగంలోకి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. నేతల మాటలు కోటలు దాటినా నేతన్నల బతుకులు మాత్రం మారడం లేదు. ఇలాంటి పరిస్థితిలో ఆగిన ఆ'దారం' తెగ్గిపోకుండా... నేతన్నల బ్రతుకులు చితికి పోకుండా ఉండేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆదిశగా పాలకులు, అధికారులు ఆలోచించి నేతన్నలకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం చూపాల్సిన అవసరం ఉంది.

## మళ్లీ అండర్ వరల్డ్ డాన్ శకం


# ఎవరీ బిష్ణోయ్...



**ముంబై, అక్టోబరు 16, పెన్ పవర్:** ముంబై అండర్ వరల్డ్ మళ్లీ యాక్టీవ్ అయింది. గతంలో ముంబై చీకటి సామ్రాజ్యాన్ని లీడ్ చేసిన డీ–కంపెనీ దాదాపు ఫేడవుటైపోవడంతో ఇప్పుడు కొత్త గ్యాంగ్ ఎంటరైంది. అండర్ వరల్డ్‌కి నయా దావూద్ వచ్చాడు. అతను ఉండేది జైల్లో.. కానీ జరిగే హత్యలు జరిగిపోతుంటాయి. కటకటాల్లో ఉండే ఏడు దేశాల్లో నెట్‌వర్క్ మెయింటేన్ చేస్తున్నాడు. ఫైనాన్స్ క్యాపిటల్‌ని గడగడలాడిస్తున్న ఈ కిల్లర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చాడు..? దావూద్‌ని రీప్లేస్ చేయాలనుకుంటున్నాడా..? అతని హిట్ లీస్ట్‌లో ఇంకా ఎవరున్నారు..? ఇదే ఇప్పుడు పోలీసులను ముచ్చెమటలు పట్టిస్తోంది.గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్.. ఉత్తర భారతాన్ని వణికిస్తున్న కొత్త కటౌట్ ఇది. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యతో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. గత కొన్నేళ్లుగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్.. దేశంలో తీవ్ర అశాంతిని నెలకొల్పుతుండటంతో మరోసారి నైన్టీస్ దేశాన్ని వణికించిన అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం గుర్తుకు వస్తున్నాడు. దావూద్ ఇబ్రహీంకు చెందిన డీ–కంపెనీతో ఎన్ఐఏ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను పోల్చింది. చిన్న చిన్న నేరాలతో నెట్‌వర్క్‌ను విస్తరించిన దావూద్ ఇబ్రహీం లాగే లారెన్స్ బిష్ణోయ్ కూడా ఉగ్రవాద సిండికేట్‌గా పనిచేస్తున్నట్లు ఎన్ఐఏ అనుమానం. డ్రగ్స్ అక్రమ రవాణా, టార్గెట్ కిల్లింగ్స్, దోపిడీ రాకెట్ల ద్వారా దావూద్ ఇబ్రహీం తన నెట్‌వర్క్‌ను విస్తరించి.. ఆ తర్వాత పాకిస్థాన్ ఉగ్రవాదులతో కలిసి డీ–కంపెనీని ఏర్పాటు చేశాడు. ఇక అదే రకంగా చిన్న చిన్న నేరాలతో మొదలైన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్.. ప్రస్తుతం ఉత్తర భారతదేశాన్ని శాసిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.పంజాబ్‌కు చెందిన 31 ఏళ్ల లారెన్స్ ప్రస్తుతం సబర్మతి జైల్లో ఉన్నా, తన గ్యాంగ్‌ను నిరాటంకంగా నిర్వహిస్తున్నాడు. కటకటాల వెనక నుంచే తన ముఠాను ఆపరేట్ చేస్తున్నాడు. పొలిటీషియన్లనే కాదు.. బాలీవుడ్‌ను సైతం ఒంటిచేత్తో వణికిస్తున్న నేరగాడు. ఇంటర్మీడియట్ చదివి.. పంజాబ్ యూనివర్సిటీ డీఏవీ కాలేజీలో చేరి.. అక్కడే నేషనల్ రేంజ్ అథ్లెట్‌గా.. స్టూడెంట్ లీడర్‌గా ఎదిగాడు. లా పూర్తి చేశాక గోల్డీ బ్రార్ అనే గ్యాంగ్‌స్టర్‌తో పరిచయం పెంచుకుని, సంఘ వ్యతిరేక శక్తిగా మారాడు. గ్యాంగ్‌వార్‌లో భాగంగా అతడి ప్రియురాలు సజీవదహనం కావడంతో.. అక్కడినుంచి ఇంకా హార్డ్‌కోర్ క్రిమినల్‌గా మారాడు. లారెన్స్ శాకాహారి. తినేది వెజ్ అయినా.. మనుషుల్ని మాత్రం మటన్ కొట్టినట్టు కొట్టి చంపేస్తున్నాడు.2018లో బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్ హత్యకు కుట్ర పన్ని.. జాతీయ స్థాయి వార్తలకెక్కాడు బిష్ణోయ్. ఏడు దేశాల్లో నెట్‌వర్క్ నడుపుతున్నాడు. ప్రస్తుతం బిష్ణోయ్ గ్యాంగ్‌లో అనేక ప్రొఫెషనల్ షూటర్లు ఉన్నారు. వీరి నెట్‌వర్క్ పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లలో విస్తరించింది. లారెన్స్‌ను చంపేందుకు ఢిల్లీలోని గ్యాంగ్‌స్టర్లు ఇంకా కాచుకు కూర్చోవడంతో, అతడిని వివిధ కేసుల్లో కోర్టుకు తరలించడం కూడా పోలీసులకు కత్తిమీద సాముగా మారింది.గతంలో దావూద్‌ను నిర్లక్ష్యం చేసి వదిలివేయడంతో అంతర్జాతీయ ఉగ్రవాదిగా మారాడు. ఇప్పుడు లారెన్స్ బిష్ణోయ్‌ను పట్టుకొని.. జైల్లో పెట్టినా.. బ్యారక్‌ల్లో అక్రమంగా వచ్చే సెల్‌ఫోన్ల ద్వారా అనుచరులతో నిరంతరం టచ్‌లో ఉంటాడని వార్తలు వస్తున్నాయి. అతని గ్యాంగ్‌కు పక్కా స్కెచ్‌తో మెసేజ్‌లు చేరుతున్నాయి. లారెన్స్ బిష్ణోయ్ కి ప్రధాన అనుచరుడిగా సంపత్ నెహ్రా ఉండేవాడు.

అతనితో కలిసి 2018లో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హత్యకు లారెన్స్ బిష్ణోయ్ కుట్ర పన్నాడు. లారెన్స్ బిష్ణోయ్ ముఠాలో పేరుపొందిన గన్ షూటర్లు ఉన్నారు. వీరికి పంజాబ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ లో నెట్వర్క్ ఉంది. లారెన్స్ బిష్ణోయ్ నేరాలకు పాల్పడిన నేపథ్యంలో.. అతనిని చంపడానికి అనేకమంది గ్యాంగ్ స్టర్లు సిద్ధంగా ఉన్నారు. అందువల్ల అతడిని కోర్టుకు తరలించడం పోలీసులకు ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం లారెన్స్ బిష్ణోయ్ సబర్మతి జైల్లో శిక్ష అనుభవిస్తున్నప్పటికీ.. తన నేరమయ కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉన్నాడు. సోదరుడు అన్మోల్, గోల్డి బ్రార్ లారెన్స్ బిష్ణోయ్ నేరమయ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు.పంజాబ్లో సహజంగానే నేరమయ ముఠాలు ఎక్కువగా ఉంటాయి. ఈ ముఠాల మధ్య తరచుగా గొడవలు జరుగుతూ ఉంటాయి. ఈ గొడవల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. ఈ జాబితాలో లారెన్స్ బిష్ణోయ్ సన్నిహితుడు జస్వీందర్ ను జైపాల్ భుల్లర్ నాయకుడు నేరమయ ముఠా నాయకుడు హత్య చేశాడు. కాంగ్రెస్ నాయకుడు సిద్దు మూసే వాలా హత్యకు కూడా ఇలాంటి ముఠాలు చేసుకున్న దాడులే కారణం . జస్వీందర్ ఒకప్పుడు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ లో పనిచేశాడు. భరత్పూర్ ప్రాంతంలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ విస్తరించడానికి జస్వీందర్ పనిచేశాడు. అయితే విక్కీ మిదు ఖేడా మరణానికి ప్రతీకారంగా సిద్దు మూసేవాలా ను లారెన్స్ అనుచరులు కాల్చి చంపినట్టు తెలుస్తోంది..లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఆయుధాల అక్రమ రవాణా, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అధికారులు చెబుతున్నారు.బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ 1998లో కృష్ణ జింకలను వేటాడినట్టు ఆరోపణలు వినిపించాయి. ఇప్పటికీ ఆ ఘటన సంబంధించి ఆయనపై కేసు కొనసాగుతోంది. కృష్ణ జింకలను లారెన్స్ బిష్ణోయ్ వర్గం వారు పరమ పవిత్రంగా భావిస్తారు. అయితే వాటిని సల్మాన్ ఖాన్ వేటాడటం లారెన్స్ బిష్ణోయ్ వర్గీయులకు నచ్చడం లేదు. 2018 నుంచి సల్మాన్ ఖాన్ ను వారు టార్గెట్ గా చేసుకున్నారు. 2024 ఏప్రిల్ లో సల్మాన్ ఖాన్ ఇంటిపై కాల్పులు జరిపారు. అంతకుముందు అతడి వ్యవసాయ క్షేత్రం వద్ద నిర్వహించారు. అదే సల్మాన్ ఖాన్ ను మట్టు పెట్టడానికి దాదాపు 25 మందిని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సిద్ధం చేసినట్టు జాతీయ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి.జైల్లో ఉన్నా.. అతను ఓ మాజీ మంత్రిని.. అత్యంత కీలక నేతను హత్య చేయించగలిగాడంటే.. చిన్న విషయం కాదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ప్రస్తుతం ముంబైలో ఖాళీగా ఉన్న మాఫియా రాజ్యాన్ని ఆక్రమించడానికి ఇతడు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం..!

# ఎమ్మెల్యేలకు బాబు మార్క్ క్లాస్....



**విజయవాడ, అక్టోబరు 16, పెన్ పవర్:** ఏపీలో మద్యం నూతన పాలసీ విధానాన్ని ప్రభుత్వం రేపటినుండి ప్రవేశపెడుతున్న విషయం అందరికి తెలిసిందే. అయితే అందుకు సంబంధించి ఇప్పటికే నూతన విధాన ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను స్వీకరించి.. లాటరీ పద్ధతిని సైతం అన్ని జిల్లాలలో అధికారులు నిర్వహించారు. ఈ లాటరీ పద్ధతి కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించగా.. పలుచోట్ల జరిగిన ఘటనల ఆధారంగా ప్రభుత్వం సీరియస్ అయింది. పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు.. పరోక్షంగా మద్యం దుకాణాలను దక్కించుకున్న వారిని బెదిరిస్తున్నట్లు సమాచారం అందుకున్న సీఎం చంద్రబాబు.. తానే రంగంలోకి దిగి.. పలువురు ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నట్లు సమాచారం.ఏపీలోని అన్ని జిల్లాలకు సంబంధించి మద్యం షాపుల లైసెన్సుల కోసం 89,882 దరఖాస్తులు వచ్చిన విషయం అందరికి తెలిసిందే. మొత్తం 3396 మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతిన షాపుల లైసెన్సులను అధికారులు ప్రకటించేశారు. ఈ లాటరీ పద్ధతి ద్వారా సుమారు 300 మందికి పైగా మహిళలు సైతం షాపులను దక్కించుకోవడం విశేషంఅయితే శ్రీ సత్య సాయి జిల్లాలో ఓ వ్యక్తి మద్యం దుకాణాన్ని లాటరీ ద్వారా దక్కించుకున్న వెంటనే.. బయటకు వచ్చిన క్రమంలో అదృశ్యమయ్యాడు. వెంటనే అతని భార్య పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసి.. తన భర్త ఆచూకీ కనుగొనాలని పోలీసులను కోరింది. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కాగా.. సదరు వ్యక్తి అదృశ్యం వెనుక.. టిడిపి నేతలు ఉన్నట్లు వైసీపీ జోరుగా ప్రచారం సాగిస్తోంది. అంతేకాకుండా పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు.. పరోక్షంగా ఉంటూ మద్యం షాపులను దక్కించుకునేందుకు ప్రయత్నించారన్న వార్తలు సైతం పలు జిల్లాలలో వినిపించాయి.ఇప్పటికే మద్యం, ఇసుక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని సీఎం చంద్రబాబు పలుమార్లు ఎమ్మెల్యేలకు సూచించారు. తాజాగా మద్యం షాపుల లైసెన్సులకు సంబంధించి పలువురు టీడీపీ ఎమ్మెల్యేల పేర్లు వినిపించడంతో.. సాక్షాత్తు సీఎం చంద్రబాబు నేరుగా ఫోన్ చేసి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, మద్యం షాపులను దక్కించుకున్న వారికి ఎవరైనా అవరోధం కలిగిస్తే.. ఊరుకునే ప్రసక్తే లేదంటూ చంద్రబాబు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికీ ఇంటెలిజెన్స్ వర్గాల నుండి అందుకు సంబంధించిన నివేదిక తెప్పించుకుని, చంద్రబాబు తన వద్ద ఉంచుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.ఈనెల 18వ తేదీన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో సీఎం చంద్రబాబు భేటీ కానుండగా.. మద్యం వ్యవహారంలో జోక్యం చేసుకున్న ఎమ్మెల్యేలకు స్పెషల్ క్లాస్ ఉంటుందని టీడీపీ వర్గాలు తెలుపుతున్నాయి. కాగా ఈ భేటీలో పార్టీ బలోపేతం కావడంపై చర్చించడం, త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలపై టీడీపీ నేతలను సమాయత్తం చేసేందుకు సీఎం కీలక సూచనలు చేయనున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పరిపాలన సాగుతున్నందున, ఎవరైనా టీడీపీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడితే వేరే పార్టీ నేతలకు సమాధానం ఇచ్చేస్థాయికి రాకూడదన్నది టీడీపీ అధిష్టానం అభిప్రాయంగా తెలుస్తోంది. గీత దాటితే సహించని నైజం గల చంద్రబాబు.. ఈ విషయంలో కాస్త సీరియస్ గానే ఉన్నారని సమాచారం.

# డైటింగ్ చేస్తున్నారా?.. అయితే అవి దెబ్బతినడం ఖాయం.!







బరువు తగ్గాలంటే డైటింగ్ ఒక్కటే దారి. అందుకే ఈ మధ్య అందరూ రకరకాల డైట్స్ ను పాటిస్తున్నారు. అయితే డైటింగ్ తో ఓ కొత్త చిక్కు ఉందని ఇటీవల ఓ పరిశోధనలో తేలింది. పెద్ద వయసులో డైటింగ్ చేస్తే బరువుతో పాటు ఎముకల్లో సాంద్రత కూడా తగ్గుతోందని ఆ స్టడీ చేస్తోంది. వాషింగ్టన్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ డెన్నిస్ విల్లేరియల్ బృందం చేసిన అధ్యయనంలో డైటింగ్ చేసేవారిలో శరీరం బరువుతో పాటు ఎముకల సాంద్రత కూడా తగ్గిపోతుందని, డైటింగ్ వల్ల వృద్ధుల్లో ఎముకలు విరిగే అవకాశం కూడా ఉంటుందని డాక్టర్లు చెప్పారు.

50 ఏళ్లు పైబడిన వాళ్లపై చేసిన ఈ అధ్యయనంలో బరువు తగ్గడానికి కొందరు కేవలం డైటింగ్ పై ఆధారపడితే, మరికొందరు డైటింగ్ తో పాటు వ్యాయామం కూడా చేశారు. వ్యాయామం చేయకుండా తిండి మాత్రమే తగ్గించిన వాళ్లలో బరువుతో పాటు ఎముకల సాంద్రత కూడా తగ్గుతున్నట్టు డాక్టర్లు గమనించారు. అందుకే డైటింగ్ చేసే వాళ్లు వ్యాయామంపై కూడా దృష్టి పెట్టాలి. వ్యాయామం వల్ల కండరాలతోపాటు ఎముకల పటుత్వం కూడా పెరుగుతుంది. అందుకే డైటింగ్ కన్నా ముందు వ్యాయామంతో బరువు తగ్గించుకొనే ప్రయత్నం చేయాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

## ఈ చికిత్స చేయించుకుంటే..ఎప్పటికీ ముసలోళ్లుకారా!

# ..బ్రయాన్ జాన్సన్ ప్లాస్మా రీప్లేస్ మెంట్





బ్రయాన్ జాన్సన్..టెక్ వ్యవస్థాపకుడు..బిలియనీర్..ఏదో కొత్త అంశంతో వార్తల్లో ఉంటారు. యాంటీ ఏజింగ్ మెథడ్స్ వినియోగించడంలో 47యేళ్ళ బ్రయాన్ జాన్సన్ రికార్డ్ అన్నమాట. ఇతను వయసు రీత్యా వచ్చే మార్పులను, మీద పడుతున్న వృద్ధాప్య లక్షణాలను దగ్గరకు చేరకుండా కొత్త కొత్త వైద్య విధానాలను వాడు తుం టారు. అందులో భాగంగా ఇటీవల టోటల్ ప్లాస్మా ఏక్స్ఛేంజ్ ని చేయించుకున్నారు. యాంటీ ఏజింగ్ మెథడ్స్ వినియోగం ద్వారా తాను కొంతవరకు లక్ష్యాన్ని చేరుకున్నట్లు తెలిపారు. జాన్సన్ మొత్తం ఆరుసార్లు ఈ చికిత్స చేయించుకున్నారు. " నేను నా శరీరం నుంచి మొత్తం ప్లాస్మాను తీయించుకున్నాను..అల్బుమిన్ ద్వారా రీప్లేస్ చేయించాను అని ట్వీట్ చేశారు. ద్వారా జాన్సన్ తన శరీరంలోని ప్లాస్మా మొత్తాన్ని తీసేసి దాని స్థానంలో అల్బుమిన్ అనే ప్రోటీన్ ను భర్తీ చేయించుకున్నారు. టీపీఇ సంబంధించిన వివరాలను సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఈ విధానం ద్వారా తాను అనుకున్న లక్ష్యాలను చేరుకుంటున్నట్లు తెలిపారు.


ఇంతకుముందు కూడా జాన్సన్ చాలా రకాల యాంటీ ఏజింగ్ మెథడ్స్ చేయించుకున్నాడు. 2023లో జాన్సన్ తన యుక్త వయసులో కొడుకుతో రక్తమార్పిడి చేయించుకున్నారు. ఇది జీవన శక్తిని పెంచే ప్రయోగాల్లో ఒకటి. ఈ ప్రయత్నం తన కనుబొమ్మలను పెంచింది. ఈ చికిత్స లక్ష్యాలు శరీరం నుంచి విషాన్ని తొలగించడం అని జాన్సన్ ఒక ట్వీట్ లో రాశారు.

టోటల్ ప్లాస్మా ఏక్స్ఛేంజ్ అనేది ఆటో ఇమ్యూన్ డిజార్డర్స్ , రక్త సంబంధిత సమస్యలను నయం చేసేందుకు వినియోగించే ప్రక్రియ. ఈ విధానంలో ప్లాస్మా, అల్బుబిన్ వంటి రీప్లేస్ మెంట్ ఫ్లూయిడ్ తో పాటు ఎర్ర రక్తకణాలను తిరిగి నింపడం జరుగుతుంది. ఈ విధానంలో మొత్తం ఆరు సార్లు చికిత్స తీసుకున్నారు జాన్సన్. బ్రయాన్ జాన్సన్ కోరిక నెరవేరాలని ఆశిద్దాం.

# ఈ మెషిన్ వాడితే ఎప్పటికీ టీనేజ్ లాగే ఉంటారు..

వయసు పెరుగుతున్న కొద్ది ముఖం మీద ముడుతలు, కళ్లకింద నల్లటి వలయాలు వస్తూనే ఉంటాయ్. కానీ ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేదు... మెయింటెనెన్స్ ఉంటే చాలు ఏ వయసులోనైనా స్వీట్ సిక్స్టీన్ గా మెరిసిపోవచ్చని టెక్నాలజీ రుజువు చేస్తోంది. అదెట్లంటే... కళ్లకింద నల్లటి వలయాలు, ముడుతలు తొలగించడానికి ఐ స్టాక్ హరుకా అనే మెషిన్ ఒకటి మార్కెట్లోకి వచ్చింది. ఈ మెషీన్ కళ్లకింద వచ్చే మచ్చలను పోగొట్టడంతో పాటు వయసు పెరగడం వల్ల వచ్చే చారలను కూడా మటుమాయం చేస్తుంది. ఈ మెషిన్ ను రోజుకు మూడు నిమిషాలు వాడితే చాలు. కళ్ల కింద నల్లని వలయాలు, ముడుతలు పోతాయి. ఈ మెషిన్ ధర రూ. 56 వేలు. బ్యాటరీతో పని చేస్తుంది. ఈ బ్యూటీ గాడ్జెట్ ను జపాన్లో తయారుచేశారు.





# అల్లరి చేస్తున్న పిల్లలను.. ఇలా దారిలోకి తెద్దాం..!





పదేళ్ల వయస్సులో బుద్ధిగా చదువుకోవాలి. తోటి పిల్లలతో స్నేహంగా ఉండాలి. తల్లిదండ్రుల మాట తప్పకుండా పాటించాలి. ఇలా ఉండాల్సిన వారు ప్రస్తుత కాలంలో రూడ్‌గా బిహేవ్ చేస్తున్నారు . కొంతమంది చదువులో కూడా వెనకపడదుతున్నారు.. ఈ సమస్య ఒక్క పిల్లాడిదే కాదు.. చాలామంది పిల్లలది కూడా... స్కూల్ డేస్ లో బుద్ధిగా ఉండే పిల్లలు.., కాస్తా యంగేజ్‌కు వచ్చేసరికి మారిపోతారు. తల్లిదండ్రుల మాటకు ఎదురు చెప్తారు. అవసరమైతే అబద్దాలు చెప్తారు. ఇలాంటి సీన్లు ప్రతి ఇంట్లో కనిపిస్తూనే ఉంటాయి. అయితే తల్లిదండ్రులు వీటిని పట్టించుకోకపోతే పిల్లలు దారితప్పుతారు. అలాగని కఠినంగా ఉంటే అసలుకే ఎసరొస్తుంది. పిల్లలు నొచ్చుకోకుండా.. మనసు మార్చేందుకు ప్రయత్నం చేయాలి.

పెరిగి పెద్దవుతుంటే పిల్లల ఆలోచనల్లో కూడా మార్పు వస్తుంది. అయితే పిల్లల మనస్తత్వం మారుతోందన్న విషయం గమనించక చాలామంది తల్లిదండ్రులు భవిష్యత్తు గురించి బెంగ పెట్టుకుంటారు. ముఖ్యంగా కొందరి పిల్లలో ప్రవర్తన ఊహించని విధంగా మారిపోతుంది. అప్పటి వరకు ఇంట్లో సరదాగా ఉంటూ, ఇంటి పనుల్లో సహకరిస్తూ సర్దుకుపో తూ ఉండేవాళ్లు కాస్తా అన్నింటికీ విసుక్కుంటారు. వాదన చేయడం మొదలు పెడతారు. ఏ పని చెప్పినా వినిపించుకోరు... పైగా అరుస్తారు. ... గొడవ పెట్టుకుంటారు. ఇలాంటప్పుడే పేరెంట్స్ ఆందోళన చెందకుండా.. పిల్లల్ని మార్చే ప్రయత్నం చేయాలి.

**ఆలోచనల్లో మార్పు**

హెయిర్ స్టయిల్ నుంచి చేసుకునే బట్టలు దాకా అన్నీ తమకు వచ్చినట్లు ఉండాలనుకుంటారు. అవి ఇంట్లో పెద్దోళ్లకు నచ్చవు. పది పన్నెందేళ్ల వయసంటే బాల్యానికి దూరమవుతూ, టీనేజ్ లోకి అడుగుపెడుతున్న స్టేజ్ శారీరకంగానే కాదు మానసికంగా కూడా ఎన్నో మార్పులు వస్తాయి. ఒక్కోసారి పెద్దవారిలా వాదనలు పెట్టుకునే ఈ పిల్లలే మరోసారి చిన్నపిల్లలా ప్రవర్తిస్తుంటారు. వీరి ఇష్టాలను కాపాడుకోవడానికి మాత్రమే వీళ్ళు మొండిగా ప్రవర్తిస్తుంటారు. ఈ విషయాలు తెలియక చాలామంది పేరెంట్స్ భయపడతారు.

**కొన్ని కండీషన్స్**

ఎదురుతిరగటం, తమ ఇష్టాలకు ప్రయారిటీ ఇవ్వడం, సొంత నిర్ణయాలు తీసుకోవడం ఇదంతా పిల్లల ఎదుగుదలలో భాగంగా చూడాలి. అయితే పిల్లలకు ఫ్రీడం ఇస్తూనే కండీషన్స్ కూడా పెట్టాలి. లేకపోతే దారి తప్పే అవకాశాలు ఉంటాయి. నీ ఇష్టం వచ్చినట్లు కానీ హద్దులు దాటొద్దు అనే విషయం వాళ్లకు అర్థమయ్యేలా సున్నితంగా, స్పష్టంగా చెప్పాలి. దాంతో వాళ్లకు కొంతవరకు ఫ్రీడం దొరికినట్లు ఫీలవుతారు. పిల్లలకి తమ అభిప్రా యాలను చెప్పే అవకాశం ఇవ్వాలి. ఆ తరవాత వారి అభిప్రాయం తప్పనిపిస్తే ఆలోచించు అని మాత్రమే చెప్పాలి. ఇలా చేస్తే పిల్లలు ఏ విషయమైనా చర్చించడానికి ఇష్టపడతారు.

**అతిగా చెప్పకూడదు**

ఎదిగే వయసులో పిల్లలు మనను కొత్త స్నేహాల వైపు దారి మళ్లుతుంది. ఇంటి దగ్గర లేని స్వేచ్ఛ ను బయట పొందాలనుకుంటారు. అలాంటి ఆలోచనలు రాకుండా పేరెంట్స్ జాగ్రత్త పడాలి . పిల్లలకు ఎక్కువ స్వేచ్ఛనివ్వడం, ఎక్కువ కండీషన్స్ పెట్టడం రెండూ మంచిది కాదు. ఈ రెండూ పిల్లలపై ప్రభావం చూపుతాయి. వాళ్లతో సరదాగా మాట్లాడుతూ ఎలా ఆలోచిస్తున్నారో తెలుసుకోవాలి..

**సర్దిచెప్పాలి**

కాస్త వయసొచ్చాక పిల్లలతో తల్లిదండ్రులు స్నేహితుల్లా నడుచుకోవాలి. పిల్లల ఫ్రెండ్స్ తోనూ మాట్లాడాలి. దాంతో పిల్లలు ఎలాంటి వాళ్లతో ఫ్రెండ్‌షిప్ చేస్తున్నారో తెలిసిపోతుంది. చెడ్డ ఆలోచనలు ఉన్నవాళ్లు ఉంటే వాళ్లకు దూరంగా ఉండమని అర్థమయ్యేలా చెప్పాలి.

**టాలెంట్ ను గుర్తించాలి.**

మార్కులు, ర్యాంకుల విషయంలో పిల్లలను ఇతరులతో పోల్చడం మంచిదికాదు. ఇతరుల సక్సెస్ ను స్ఫూర్తినిచ్చేలా చెప్పడంలో తప్పులేదు. కానీ పిల్లలను ఇతరులతో పోల్చడం అసలు మంచిది కాదు. ఎదుటివారిని మెచ్చుకునే ముందు పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించాలి. పిల్లల ఆసక్తులను గుర్తించి ప్రోత్సహిస్తే వాళ్ల భవిష్యత్తు బాగుంటుంది

# అక్షరమే ఆయుధంగా నిజాం నిరంకుశత్వంపై పోరాడిన కలం వీరుడు షోయబుల్లాఖాన్

## నేడు ఆయన జయంతి

*( పెండ్యాల రామ్ కుమార్, మంథని )*

*అక్షరాన్ని అగ్నికణంలా మార్చి రజాకార్ల రాక్షసత్వంపై ఓ కలం వీరుడు కదమ్ తాల్ చేశాడు.. నిప్పుకణికల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణకుపుట్టించాడు..ఆయనే షహీద్ షోయబుల్లా ఖాన్. హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన తెలంగాణ నిప్పు రవ్వ షోయబుల్లా ఖాన్ . 1948 అగస్ట్ 22న కాసీం రజ్వీ గుండాలు షోయబుల్లాఖాన్ ను అంతం చేశాయి. ఈ రోజు ఖాన్ జయంతి సందర్భంగా ఆయన వీరోచిత పోరాటాన్ని తెలుసుకుని స్ఫూర్తి పొందుదాం.*



:నిరంకుశత్వానిదే నిర్బంధమయితే అక్షరమే ఆయుధమవుతుంది. కత్తుల కోలాటంపై కలం కన్నెర్ర చేస్తుంది. ఆ కలానికి షహీద్ షోయబుల్లాఖాన్ ఖలేజా తోడయితే పెత్తనాన్ని ధిక్కరించే స్వేఛ్ఛాగీతం పురుడు పోసుకుంటుంది. పీడనను ఎదురించే పిడికిళ్ళు బిగుసుకుంటాయి.ఒక్క సిరాచుక్కతో లక్షమెదళ్లలో తిరుగుబాటు బీజాలు మొలకెత్తుతాయి.షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించారు. తండ్రి హబీబుల్లాఖాన్. నిజాం ప్రభుత్వంలో రైల్వేలో పనిచేస్తుండడంతో హైదరాబాద్ కు బదిలీ అయ్యింది. తల్లి లాయహున్నీసా బేగం. షోయబుల్లాఖాన్ వీరికి ఏకైక సంతానం. వీరి కుటుంబం ఉత్తరప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది.

**ఉస్మానియా యూనివర్సిటీలో షోయబుల్లా ఖాన్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు.**

తెలంగాణ అగ్నిగోళంలా మండుతోన్న కాలమది. దొరల దోపిడీ సాగదంటూ సామాన్యుడు సమరం సాగిస్తున్న సమయమది. రజాకార్ల రాక్షసత్వాన్ని ఎదురిస్తూ హైదరాబాద్ లో రగల్ జెండా రెపరెపలాడుతున్న రోజులవి. సరిగ్గా అప్పుడే గుండెల నిండా ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుంచి షోయబుల్లా ఖాన్ బయటకొచ్చాడు. తాను చదివిన చదువుకు కోరుకుంటే ఏ ఉద్యోగమైనా కాళ్ల దగ్గరకే వచ్చేది. నిర్బంధాన్ని ప్రశ్నించే ధైర్యం నరనరాన పాకుతుంటే.. తలదించుకుని ఉద్యోగం చేయాలా? అందుకే అక్షరాన్ని ఆయుధంగా మార్చి నియంతృత్వంపైనే సమరం చేయాలనుకున్నాడు ఖాన్. జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు..ఉర్దూ అధికార భాషగా ఉన్న ఆ కాలంలో పత్రికలన్నీ నిజాంకు అనుకూలంగా ఉండేవి, ఏవో ఒకటి రెండు పత్రికలు తప్ప. షోయబుల్లాఖాన్ అలాంటి పత్రికనే ఎంచుకున్నాడు. తేచ్ అక్బార్ లో చేరాడు. రజాకార్లు, భూస్వాముల ఆగడాలపై ప్రతీరోజూ అక్షరాలను ఎక్కుపెట్టాడు. ప్రశ్నించే ధైర్యాన్ని ప్రజలకు అందించాడు..అందుకే తేజ్ అక్బార్ ను నిజాం ప్రభుత్వం నిషేధించింది. కణకణమండుతోన్న నిప్పుకణిల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు అవకాశం ఇవ్వడానికి రయ్యత్ ముందుకొచ్చింది. అక్కడ షోయబుల్లాఖాన్ ఆవేశానికి అక్షరాలు కట్టలు తెంచుకున్నాయి. ఆ కలంపోటు నిజాంను ఉక్కిరిబిక్కిరిచేసింది. దీంతో దాన్ని బంద్ చేయించాడు..నిజాం దౌర్జన్యాన్ని ఎదురించడానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదనుకున్నాడు షోయబుల్లాఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. అందులో షోయబుల్లా పెన్ను గన్నయింది. బుల్లెట్లలా అక్షరాలు నిజాం గుండెల్లోకి దూసుకెళ్లాయి. ఆయన రాతలు రజాకార్లకు వాతలు పెట్టాయి. వెన్నులో వణుకుపుట్టడంతో కాసీం రజ్వీ నుంచి బెదిరింపు లేఖ వచ్చింది. అయినా షోయబుల్లాఖాన్ అక్షరాలు తడబడలేదు.మరిన్ని అన్యాయాలను ఎండగట్టాడు. ఎర్రకోటపై నిజాం జెండా ఎగరవేస్తానన్న రజ్వీ ప్రకటనతో షోయబుల్లాఖాన్ రక్తం కుతకుతలాడింది. రజ్వీ దురహంకారాన్ని ఇమ్రోజ్ లో తీవ్రంగా వ్యతిరేకించాడు. నిజాంను వ్యతిరేకిస్తూ వార్తలు రాస్తే చేతులు నరికేస్తామని, పత్రికను సర్వనాశనం చేస్తామని రజ్వీ బహిరంగంగానే బెదిరించాడు..అయినా షోయబుల్లా ఖాన్ తగ్గలేదు. సత్యాన్వేషణలో ప్రాణాలు పోవడం గర్వించాలన్న విషయమన్నాడు.

1948 అగష్టు 22.. కాచిగూడలోని ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధరాత్రి ఇంటికి బయలుదేరాడు షోయబుల్లా. బావమరిది ఇస్మాయిల్ ఖాన్ కూడా ఉన్నాడు పక్కనే. ఇంతలో.. ఎక్కడి నుంచి వచ్చారో తెలియదు..ఒక్కసారిగా పదిమంది దుండగులు షోయబుల్లాఖాన్ పై విరుచుకుపడ్డారు. తన రాతలతో రజ్వీ గుండెకు చెమటలు పట్టించిన ఆ ధీరుని చేతులను నరికేశారు. భయమంటే తెలియని ఆ గుండెపైకి బుల్లెట్ల వర్షం కురిపించారు. అడ్డుకోబోయిన ఇస్మాయిల్ నూ వదల్లేదు. అయితే తుపాకీ చప్పుళ్లు విని స్థానికులు బయటకురావడంతో దుండగులు పారిపోయారు. నెత్తిటి మడుగులో ఉన్న షోయబుల్లాను ఉస్మానియాకు తరలించారు. రెండు గంటల తరువాత స్పృహలోకి వచ్చిన షోయబుల్లా..ఇమ్రోజను కొనసాగించమన్నాడు. ధర్మానిదే గెలుపని కన్నుమూశాడు..

హైదరాబాద్.. భారత్ లో విలీనం కావాలన్నది షోయబుల్లాఖాన్ కల. దాని కోసం నడిరోడ్డు మీదనే ప్రాణాలను బలిపెట్టాడు. కానీ అలాంటి త్యాగమూర్తికి తగినంత గౌరవం దక్కలేదు. తెలంగాణ నిప్పురవ్వ కు ట్యాంక్ బండ్ పై గజం జాగా దక్కలేదు. తర్వాతి తరాలు తెలుసుకోవడానికి షోయబుల్లాఖాన్ చరిత్ర పాఠ్యాంశాల్లో లేదు. పోరుగడ్డ విముక్తి కోసం ఆఖరిశ్వాస వరకు పోరాడిన షోయబుల్లాఖాన్ చరిత్ర చీకట్లో కలిసింది..

దేహంతో మొదలయ్యే జీవన ప్రస్థానం దేహంతోనే అంతమవుతుంది. కాని ఓ వీరుని రక్తపు చుక్క వేల వీరులకు జన్మనిస్తుంది. ప్రాణం తీయవచ్చు. కాని ఆశయాన్ని చంపలేరు. అందుకే అక్షరమే ఆయుధంగా నిరంకుశత్వంపై పోరాడిన కలం వీరుడు షోయబుల్లాఖాన్ వారసత్వాన్ని తెలంగాణ జర్నలిస్టులు కొనసాగిస్తున్నారు.

# గంజాయిని నిర్మూలించేందుకు టెక్నాలజీ రంగంలోకి అధునాతన డ్రోన్లు..

**విశాఖపట్టణం, అక్టోబరు 16, పెన్ పవర్:** అల్లూరి జిల్లా ఏజెన్సీ నుంచి గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు సరికొత్త యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేశారు పోలీసులు. మాయని మచ్చగా మారిన గంజాయిపై.. యుద్ధమే ప్రకటించారు. సరికొత్త యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నారు. అందుకోసం ఇప్పటికే పాత గంజాయి కేసుల్లో పట్టుబడిన వారు, గంజాయి పంటను సాగు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ దిశగా ఓ వైపు కఠినంగా వ్యవహరిస్తూనే, మరోవైపు అవగాహన కల్పిస్తున్నారు పోలీసులు.గంజాయి పంటను పండించే రైతులను మోటివేట్ చేయడం ద్వారా గంజాయికి దాదాపుగా బ్రేక్ వేయవచ్చన్నది పోలీసుల భావన. ఇప్పటికే ప్రత్యామ్నాయ పంటల వైపు దారి చూపిన పోలీసులు, అధికారులు.. చాలావరకు గంజాయి సాగును కంట్రోల్ చేశారు. కానీ ఇంకా ఎక్కడో అక్రమార్కుల మాటల్లో పడి.. గిరిజనులు మారుమూల ప్రాంతాల్లో సాగు చేస్తున్నట్టు పోలీసులకు ఉప్పందింది. దీంతో ఇక అధునాతన డ్రోన్లను రంగంలోకి దింపారు. కొండలు, లోయలో మధ్య గుట్టుగా సాగుతున్న గంజాయిని గుర్తించే పనిలో పడ్డారు. పంటను సాగు చేస్తున్న వారిపై ఇక నుంచి యాక్షన్ మామూలుగా ఉండదని సాఫ్ట్ గా సూచనలు జారీ చేస్తున్నారు పోలీసులు.అధికారులు పై చేయిఅల్లూరు ఏజెన్సీలో గంజాయి సాగుపై దాదాపుగా పోలీసులు, అధికారులు పై చేయి సాధించినప్పటికీ.. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దులో ఇంకా మారుమూల ప్రాంతాల్లో గంజాయి సాగు జరుగుతుందనేది పోలీసులకు వచ్చిన సమాచారం. వాగులతో పాటు కొండ కోనల మధ్య మత్స్యగడ్డ పరివాహక ప్రాంతాల్లో గంజాయి అక్కడక్కడ గుట్టుగా సాగు జరుగుతుందని పోలీసులకు ఇంటలిజెన్స్ సమాచారం. అయితే ఆయా ప్రాంతాలకు పోలీసులు వెళ్లలేని పరిస్థితి. దట్టమైన అడవులు, కొండలు, లోయలతో ఆయా ప్రాంతాలకు వెళ్లాలంటే పోలీసులు ప్రత్యేకంగా సాహసం చేయాల్సిందే. దీంతో ఒకవైపు గిరిజనులకు అవగాహన కల్పిస్తూనే, డ్రోన్లను రంగంలోకి దించారు పోలీసులు.ఉమ్మడి విశాఖ జిల్లాలో ఏజెన్సీలోని 11 మండలాలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఏజెన్సీ 11 మండలాలు కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పడింది. అయితే ఏజెన్సీలో ప్రధాన సమస్య గంజాయి. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో ఈ గంజాయి ఏపుగా పెరుగుతుంది అనేది నిత్య సత్యం. ఏపీ బోర్డర్లో చాలావరకు గంజాయి సాగు తగ్గించినా.. ఒడిస్సా సరిహద్దుల్లో మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. దీనికి తోడు అంతరాష్ట్ర స్మగ్లర్లు అల్లూరి మన్యంలో పండే గంజాయి కన్నేసి.. గిరిజనులకు మాయమాటలతో మచ్చిక చేసుకుని, కోట్ల రూపాయల గంజాయిని తరలించిపోతున్నారు.అల్లూరి ఏజెన్సీ వ్యాప్తంగా.. ఆపరేషన్ గంజాయి సరికొత్త యాక్షన్ ప్లాన్ ను అమలు చేస్తున్నారు పోలీసులు. గంజాయి రవాణా, సాగు చేస్తూ పదేళ్లుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో గంజాయి కేసులు నమోదైన వారిని ఇప్పటికే బైండోవర్ చేశారు పోలీసులు. ఇక ముందు గంజాయి కేసులో పట్టుపడితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కట్ చేస్తామని, అంతేకాదు రెండు లక్షల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు. ఒకానొక దశలో ఈ గంజాయి మాకొద్దు బాబు అంటూ.. గిరిజనులు ప్రతిన పూనేలా చేశారు. అయినా.. మళ్లీ మారుమూల ప్రాంతాల్లో గంజాయి మూలాలు కలవర పాటుకు గురిచేస్తున్నాయి.అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో గంజాయి సాగుపై డ్రోన్లతో నిఘా పెట్టారు పోలీసులు. కొండలు, గుట్టలు, లోయల మాటున దాగి ఉన్న గంజాయిని ప్రత్యేకంగా డ్రోన్లతో పర్యవేక్షిస్తున్నారు పోలీసులు. జిల్లా పోలీస్ సూపరిండెంట్ అమిత్ బర్దర్ ఆదేశాలతో స్వయంగా పాడేరు ఏఎస్పీ ధీరజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసుల బృందం రంగంలోకి దిగారు. కొండల మాటున లోయల్లో గంజాయి సాగుపై నిఘా పెంచారు. గతంలో పాడేరు, హుకుంపేట మండలాల్లో గంజాయి సాగుతున్నట్టు గుర్తించి 9మందిపై ఇటీవల కేసులు పెట్టిన సంగతి తెలిసిందే..!పాడేరు, హుకుంపేట మండలాల్లో అధునాతమైన డ్రోన్లు సహాయం తో కొండ మూలల్లో ఉన్న గంజాయిని గుర్తించి గంజాయి పంట వేసిన వారిపై చర్యలు తీసుకున్నందుకు సిద్ధమయ్యారు పోలీసులు. గతేడాది ఇదే సీజన్లో పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించి.. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో పాడేరు, హుకుంపేట మండలాల్లో 8 కేసులు నమోదు చేసి తొమ్మిది మంది పంట వేసిన వారిని అరెస్టు చేశారు. ఇందులో పాడేరు కించూరు పంచాయతీ బోంగజంగి లో ఒక కేసు, తొట్లగొంది లో ఒక కేసు , ఇరాడపల్లి పంచాయతీ సరియపల్లి లో ఒక కేసు గంజాయి రైతుల పైన నమోదు చేశారు. అలాగే హుకుంపేట మండలం లో తీగలవలస పంచాయతి ఒలుబెడ్డ గ్రామంలో రెండు కేసులు , మత్యపురం పంచాయతీ పెదబోరుగుల గ్రామంలో రెండు కేసులు , గన్నేరుపుట్టు పంచాయతీ పోర్లు గ్రామం లో ఒక కేసు నమోదు అయ్యాయి. తాజాగా మళ్లీ పాడేరు హుకుంపేట



మండలాలపై ప్రత్యేకంగా దృష్టి సాధించారు పోలీసులు. అలాగే చింతపల్లి, అరకు ఏజెన్సీ మారుముల ప్రాంతాల పైనా నిఘా పెంచారు.పాడేరు ఏజెన్సీలో మళ్ళీ పోలీసుల డ్రోన్ల చక్కర్లు కొడుతున్నాయి. పాడేరు మండలం సంగోడి, సందిగెడ్డ, సప్పపుట్టు, కించురు, వల్లాయి, బడిమెల, గొండేరు గ్రామాల పరిసర ప్రాంతాలపై ఏరియల్ సర్వే నిర్వహించారు పోలీసులు. కొండల మధ్యలో మారుమూల ప్రాంతాలు, వాగు పరివాహక ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రోన్లతో తనిఖీలు చేశారు. గంజాయి అనర్థాలపై గిరిజనులకు పోలీసుల అవగాహన కల్పించ్చారు. సాగు, రవాణా, వినియోగానికి దూరంగా ఉండాలని సూచనలు జారి చేశారు. జీవితాల్ని నాశనం చేసే గంజాయి పంటకు గిరిజనులు దూరంగా ఉండాలని, లేకుంటే రైతుల పైన పోలిసు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని అంటున్నారు పోలీసులు.అయితే పోలీసులకు ఎన్ఫోర్స్మెంట్ వర్గాలకు పట్టుబడుతున్న వారు గిరిజనులే అయినప్పటికీ.. దీని వెనుక అంతర్రాష్ట్ర ముఠామే పని చేస్తున్నాయి అన్నది నిఘా వర్గాల సమాచారం. అయినప్పటికీ.. గంజాయిని సాగులోనే తుంచేస్తే.. సరిహద్దులో దాటదనేది పోలీసుల భావన. అందుకే ఇప్పటివరకు గంజాయి సాగు చేస్తున్న రైతులు, స్మగ్లర్లకు సహకారం అందిస్తున్న గిరిజనులను మోటివేట్ చేస్తూ కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు. ప్రత్యామ్నాయ మార్గాలు కూడా చూపించారు పోలీసులు. గంజాయికి దూరంగా ఉండాలని చాలాసార్లు సూచించారు. అయినాప్పటికీ.. గుట్టుగా కొండలలోయల మధ్య గంజాయి సాగు చేస్తున్న వారిపై ఇక కఠిన చర్యలకు ఉపక్రమించారు పోలీసులు. ఆల్లూరి మన్యానికి మాయని మచ్చగా మారిన గంజాయి సాగును పూర్తిగా నియంత్రించి గంజాయి ఫ్రీ ఏజెన్సీగా చేసేందుకు సహకరించాలని కోరుతున్నారు పోలీసులు.

# అమరావతికి కొత్త కళ

**అమరావతి, అక్టోబరు 16, పెన్ పవర్:** అమరావతికి కొత్త కళ వస్తోంది. దాదాపు జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి కావడంతో.. అమరావతి రాజధాని యధాస్థానానికి చేరుకొనుంది.డిసెంబర్ నుంచి అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్ల రూపాయల సాయాన్ని బడ్జెట్లో ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు నిధుల నుంచి సర్దుబాటు చేయించింది. ఈ నిధులు సైతం విడుదల కానున్నాయి. పలుమార్లు అమరావతిని సందర్శించిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు రుణం మంజూరుకు ఆమోదముద్ర వేశారు. ఇది పూర్తిస్థాయి కేంద్రం సర్దుబాటు చేసే నిధులు. కేంద్రమే హామీ ఉంటుందని.. రాష్ట్ర ప్రభుత్వం పది శాతం మాత్రమే భరించాల్సి ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. ఆ పది శాతం నిధులు కూడా వేరే విధంగా సర్దుబాటు చేసేందుకు కేంద్రం ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. దీంతో నిధుల సమస్య లేకుండా అమరావతిని ప్రారంభించాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా దాదాపు తుది దశకు చేరుకున్నాయి. వారం పది రోజుల్లో పూర్తికానున్నాయి. పూర్తయితే మాత్రం అమరావతి యధా స్థానానికి వచ్చినట్టే. 2019 ఎన్నికల నాటికి అమరావతి రాజధాని నిర్మాణం ఏ స్థానంలో ఉండేదో.. అదే స్థానంలోకి రానుందన్నమాట.ఏపీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత రోజు నుంచి అమరావతికి ఒక రకమైన కొత్త శోభ వచ్చింది. ప్రధాన కార్యాలయాల చెంతన జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయ్యాయి. రాజధాని ప్రాంతంలో విద్యుత్ లైట్లు వెలిగాయి. సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన రోజు విద్యుత్ దీప కాంతులతో అమరావతి ప్రాంతం కళకళలాడింది. కూటమి అధికారంలోకి వస్తే అమరావతిని రాజధానిగా కొనసాగిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిందే తడువుగా పనులు ప్రారంభించారు సీఆర్డీఏ అధికారులు. మరోవైపు ఆగస్టులో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించారు. ఎందుకు గాను 36 కోట్ల రూపాయల టెండర్లను ఖరారు చేసి కాంట్రాక్టర్లకు పని బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం 96% పనులు పూర్తయినట్లు తెలుస్తోంది. వారం పది రోజుల్లో మిగతా పనులు కూడా పూర్తవుతాయని సిఆర్డిఏ అధికారులు చెబుతున్నారు.గత ఐదేళ్లుగా అమరావతిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా



విడిచిపెట్టింది. అప్పట్లో రైతుల నుంచి చంద్రబాబు సర్కార్ 33 వేల ఎకరాలను సేకరించింది. అలా సేకరించిన భూమిని వేరే అవసరాలకు వాడుకోవాలని జగన్ సర్కార్ భావించింది. అదే సమయంలో అమరావతి ప్రాంత రైతులు సుదీర్ఘకాలం పోరాటం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధానిపై ఫోకస్ పెట్టడం, కేంద్రం సైతం ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయడంతో.. అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతాయని భావిస్తున్నారు.

## తెరచాటు ప్రయత్నాల్లో లాబీయిస్టులు

**విజయవాడ, అక్టోబరు 16, పెన్ పవర్:** ఏపీలో అనూహ్యంగా కొందరు మద్యం షాపులు దక్కించుకున్నారు. లక్కీ డ్రా లో షాపులు పొందిన వారు ఉన్నారు. చాలామంది వందలాది దరఖాస్తులు వేశారు. కానీ వారికి చుక్కెదురు అయింది. అదే సమయంలో ఈ వ్యాపారంతో సంబంధం లేని వారు లాటరీలో షాపులను సొంతం చేసుకున్నారు. అటువంటి వారిపై ఇప్పుడు ఒత్తిడి పెరుగుతోంది. సిండికేట్ లు రకరకాల ప్రలోభాలకు దిగుతున్నారు.బంపర్ ఆఫర్ ఇస్తున్నారు. షాపు నిర్వహణకు 40 లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది అని.. అదే షాపులు మాకు అప్పగిస్తే కోటి రూపాయల నుంచి..కోటి 20 లక్షల వరకు ఇస్తామని చెబుతున్నారు.అలాగే గుడ్ విల్ కింద నెలకు 15 వేల వరకు అందిస్తామని హామీ ఇస్తున్నారు. దీంతో షాపులు దక్కించుకున్న వారిలో ఒక రకమైన ఆలోచన కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఈనెల ఒకటి నుంచి ప్రైవేటు వ్యక్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది.ఈ మేరకు నిన్న లక్కీ లాటరీ ప్రక్రియ కూడా పూర్తయింది. అయితే ఈసారి ఈ వ్యాపారంతో సంబంధం లేని వారు సైతం పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు. మరోవైపు సిండికేట్లు వందలాది దరఖాస్తులు దాఖలు చేశాయి. కానీ వారు అనుకున్న స్థాయిలో షాపులు దక్కలేదు.అయితే చాలామంది సామాన్యులకు ఈసారి లక్కీ లాటరీలో షాపులు వచ్చాయి. అటువంటి వారికి ఇప్పుడు ప్రలోభ పెడుతున్నట్లు తెలుస్తోంది.అయితే ఈసారి మహిళలకు 10 శాతం షాపులను రిజర్వ్ చేశారు. 300కు పైగా షాపులను మహిళలు దక్కించుకున్నారు. ఒకరు ఎన్ని దరఖాస్తులు అయినా చేసుకోవచ్చని వెసులుబాటు కల్పించిన సంగతి తెలిసిందే. దీంతో చాలామంది సిండికేట్ లుగా మారి వందలాది దరఖాస్తులు చేసుకున్నారు.కానీ వారికి అనుకున్న స్థాయిలో షాపులు దక్కలేదు.కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి వందలాది దరఖాస్తులు చేసుకుంటే.. 10 సంఖ్యలోపే షాపులు దక్కాయి. అందుకే ఇప్పుడు లాటరీలో షాపులు దక్కించుకున్న వారిపై సిండికేట్లు ప్రభావం చూపిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే కొన్ని జిల్లాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు సిండికేట్ల రూపంలో ఒత్తిడి చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.షాపులో పెట్టుబడి పెట్టకుండా 20 శాతం వాటాలను డిమాండ్ చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది. మరోవైపు సిండికేట్ వ్యాపారుల సైతం స్థానిక ఎమ్మెల్యేలను భాగస్వామ్యం చేసినట్లు తెలుస్తోంది. అయితే సిండికేట్లకు అనుకున్న స్థాయిలో షాపులు రాకపోవడంతో.. షాపులు దక్కించుకున్న సామాన్యులపై పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొంతమంది మెత్తబడుతున్నట్లు తెలుస్తోంది. రెండు లక్షల పెట్టుబడికి కోటి 20 లక్షల వరకు లాభం వస్తుండడంతో.. షాపుల నిర్వహణ ఎందుకులే అంటూ కొంతమంది పక్కకు తప్పుకున్నట్లు సమాచారం. మొత్తానికి అయితే మద్యం షాపుల పుణ్యమా అని సాధారణ వ్యక్తులు సైతం కోటీశ్వరులుగా మారుతున్నారు. ఒక్కసారిగా జాక్ పాట్ కొడుతున్నారు.

## చిత్తూరులో గజరాజుల బీభత్సం..

**తిరుపతి, అక్టోబరు 16, పెన్ పవర్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్య రోజు రోజుకు తీవ్రతరం అయ్యింది. రైతులకే కాదు ఏనుగుల మనుగడకు ప్రశ్నార్ధకంగా మారింది. పంట పొలాలను ధ్వంసం చేయడమే కాదు రైతుల ప్రాణాలను బలి తీసుకుంటున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.అడవిని వదిలి గుంపులు గుంపులుగా జనావాసాల్లోకి చొచ్చుకొస్తున్న ఏనుగు గుంపు పీలేరులో మరో రైతును పొట్టన పెట్టుకుంది.గజరాజులు చిత్తూరు జిల్లా రైతులకు గుబులు పుట్టిస్తున్నాయి. ఏనుగుల సమస్య రైతాంగానికి అతి పెద్ద సమస్యగా మారింది. పంట పొలాల్లోకి వెళ్లాలంటేనే భయపెడుతున్నారు. శేషాచలం అడవులు, కౌండిన్య అభయారణ్యంతో పాటు చిత్తూరు జిల్లాకు ఇరువైపులా ఉన్న తమిళనాడు కర్ణాటక అటవీ ప్రాంతాల నుంచి వస్తున్న ఏనుగులు పంట నష్టం, ప్రాణ నష్టాన్ని మిగుల్చుతున్నాయి. వ్యవసాయ పనిముట్లు, బిందు సేద్యం పరికరాలతో పాటు బోరు బావులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేస్తున్న ఏనుగులు ప్రమాదాలకు కూడా గురి అవుతున్నాయి. మరోవైపు దాడులకు దిగుతున్నాయి. దీంతో ప్రాణ నష్టం కలుగుతోంది.పీలేరు సమీపంలో ఏనుగుల గుంపు సంచారం రైతు ప్రాణాలను బలి తీసుకుంది. పీలేరు మండలం చిన్నగాండ్లపల్లి ఇందిరమ్మ కాలనీ సమీపంలో తిష్ఠ వేసిన 15 ఏనుగులు గుంపు మామిడి తోటకు కాపలాగా ఉన్న రైతు చిన్న రాజారెడ్డి పై దాడి చేసింది. ఏనుగుల దాడిలో చిన్న రాజారెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా,మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏనుగుల దాడికి గురై మృతి చెందిన చిన్న రాజారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన భరోసానిచ్చారు. ఏనుగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్న ఎమ్మెల్యే తెలిపారు. పీలేరుకు సమీపంలోనే ఏనుగుల గుంపు సంచరిస్తుండడంతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు

## మోడీ ఫోటో ఎక్కడా,... జనసేనాని ఆగ్రహం



**కాకినాడ, అక్టోబరు 16, పెన్ పవర్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కోపం వచ్చింది. కేంద్ర నిధులతో చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమానికి సంబంధించిన సైన్ బోర్డులు, ఫ్లెక్సీలు, హోర్డింగ్ లలో ప్రధాని మోదీ ఫోటో లేకపోవడంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. దానిపై ఆయన స్పందిస్తూ తన ' లీ " హ్యాండిల్ లో అధికారులకు సీరియస్ గానే క్లాస్ పీకారు.కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వాల్ పెయింట్లపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయని విషయం ఉప ముఖ్యమంత్రి ఖజీలిజీని ఐజీశ్రీఎజీని దృష్టికి వచ్చింది. పల్లె పండుగ వారోత్సవాలకు సంబంధించిన ప్రతి ఫ్లెక్సీ, వాల్ పెయింట్, సిటిజన్ నాలెడ్జ్ బోర్డులపైన కచ్చితంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నం, పంచాయతీరాజ్ శాఖ లోగో, ఉపాధి హామీ పథకం లోగో ఉండేలా చూడగలరు. ఖచ్చితంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్యక్రమాల్లో ఈ ప్రోటోకాల్ పాటించాలి. అలాగే సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికార యంత్రాంగం ఈ విషయంలో పర్యవేక్షణ చేయాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు" అంటూ స్వయంగా పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు.సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన హోర్డింగ్స్, వాల్ పోస్టర్స్ రెడీ చేసేటప్పుడు అధికారులు ఒకటికి నాలుగైదు సార్లు చెక్ చేసుకుంటూ ఉంటారు. యాడ్ రెడీ అయ్యాక సంబంధిత శాఖ కమిషనర్ లేదా డైరెక్టర్ ఓకే చేశాక మాత్రమే దాన్ని రిలీజ్ చేస్తారు. అలాంటిది ఇంత ముఖ్యమైన హోర్డింగ్స్ రిలీజ్ చేసేటప్పుడు ఏకంగా ప్రధాని మోదీ ఫోటో పెట్టకపోవడం అనేది పెద్ద విషయమే. ఇది పొరపాటుగా జరిగిందా లేక ఉద్దేశపూర్వకంగానే మోదీ ఫోటో లేపేసారా అనేది తెలియాల్సి ఉంది. పొరబాటున జరిగిన విషయమైతే పవన్ కళ్యాణ్ బహిరంగంగా ఈ విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం లేదనే వాదన కూడా వినిపిస్తోంది.విభజన జరిగిన తర్వాత అధికారం లోకి వచ్చిన టీడీపీ, 2019 తర్వాత పవర్ చేపట్టిన వైసీపీ కూడా ఇదే పొరపాటు చేశాయి. కేంద్ర నిధులతో చేపట్టే కార్యక్రమాల్లో ప్రధాని మోదీ ఫోటో లేకపోవడం చాలా దారుణం అంటూ అప్పటి రాష్ట్ర బీజేపీ నేతలు సోము వీర్రాజు, కన్నా లక్ష్మీనారాయణ లాంటివాళ్ళు విమర్శించేవారు. ఒకానొక దశలో బిజెపి, టీడీపీల మధ్య ఈ అంశమే విభేదాలకు కూడా కారణమైంది. ఏపీ అనే కాదు తెలంగాణ లోనూ ఇదే తంతు. తామిచ్చే నిధులతో చేపట్టే కార్యక్రమాలలో ప్రధాని ఫోటో ఎందుకు ఉండదంటూ ఏకంగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ నేరుగా విమర్శలు గుప్పించిన సంఘటనలు గతంలో జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో ఆ ఫేజ్ ముగిసిపోయిందనుకున్న దశలో మళ్లీ ఏపీ ప్రభుత్వ అధికారులు ఇలా కీలకమైన అంశాల్లో ప్రధాని మోడీ ఫోటో లేకుండా చేయడం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కోపం తెప్పించిందని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

# నిజమేంటి..?: సోషల్ మీడియాలో సానియా మీర్జా రెండో పెళ్లి గోల





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మాజీ టెన్నిస్ స్టార్ సానియా మీర్జా రెండో పెళ్లిపై నెట్టింట జోరుగా చర్చ జరుగుతోంది. ఆరు నెలల క్రితం పాకిస్తాన్ క్రికెటర్ షోయాబ్ మాలిక్‌తో తన బంధాన్ని తెంచుకున్న సానియా.. ఈమధ్య మరో వ్యక్తిని రహస్యంగా పెళ్లాడిందనే వార్తలు గుప్పుమంటున్నాయి. అందునా, ఆమె రెండో పెళ్లి మరోసారి పాకిస్థానీ వ్యక్తితోనే జరిగిందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దాంతో, సానియా పెళ్లి గోల మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

సానియా మీర్జాను మనువాడినట్లు పుకార్లు వస్తున్న వరుడి పేరు.. ఉమైర్ జస్వాల్. వారం రోజుల క్రితం ఈ నటుడు పెళ్లి జరగ్గా.. అతను తన పెళ్లి ఘట్టాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులకు తెలియజేశాడు. తెలియజేశాడు బాగానే ఉంది.. కానీ, అతనిక్కడ ఓ తిరకాసు పెట్టాడు. తాను మనువాడిన వధువు ఎవరనేది గోప్యంగా ఉంచాడు. పేరు వెల్లడించలేదు.. ఫోటోలు బహిర్గత పరచలేదు. అదే సానియా మీర్జా మెడకు చుట్టుకుంది. అతని పక్కనున్న పెళ్లికూతురు సానియా మీర్జా అని అందరూ భావిస్తున్నారు. కాదని, మనమూ చెప్పలేం. ఎలాంటి ఆధారాలు లేవు. ఈ ఇద్దరిలో ఎవరో ఒక్కరు నోరు విప్పితే కానీ, ఈ రూమర్లకు ఫుల్ స్టాప్ పడదు.

**ఎవరీ ఉమైర్ జస్వాల్..?**

సానియాతో విడాకుల అనంతరం షోయాబ్ మాలిక్ పెళ్లాడిన నటి సనా జావేద్ మాజీ భర్తే.. ఈ ఉమైర్ జస్వాల్. ఇతను సింగర్, నటుడు. సనా జావేద్ తో విడాకుల అనంతరం ఒంటరి జీవితాన్ని అనుభవిస్తున్న ఉమైర్.. వారం రోజుల క్రితం మరోసారి పెళ్లి పీటలెక్కాడు. కుటుంబసభ్యులు, సన్నిహితుల నడుమ అతని వివాహం అంగరంగ వైభవంగా జరిగిందని పాక్ మీడియా కథనాలు ప్రసారం చేసింది.

**దుబాయ్‌లో సానియా..**

షోయాబ్ తో విడాకుల అనంతరం సానియా, తన కుమారుడు ఇజాన్ మాలిక్‌తో కలిసి దుబాయ్‌లో ఉంటోంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంటోంది. ఈమధ్యనే సోషరి అనమ్ మీర్జా, వారి పిల్లలతో కలిసి దుబాయ్‌లోని ఓ మాల్‌కు వెళ్లిన సానియా.. అక్కడ గడిపిన క్షణాలను వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేసింది.

# నాకూ టెస్టు క్రికెట్ ఆడాలనుంది.. అవకాశం ఇవ్వండి: సంజూశాంసన్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నాడనే విమర్శలకు భారత క్రికెటర్ సంజూ శాంసన్ చెక్ పెట్టిన విషయం తెలిసిందే. ఇటీవల ఉప్పల్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి టీ20లో ఈ భారత వికెట్ కీపర్ చెలరేగిపోయాడు. కేవలం 40 బంతుల్లోనే శతకం బాది టీ20ల్లో భారత్ తరఫున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ ఒక్క ప్రదర్శనతో మరో పది మ్యాచ్‌ల్లో తన స్థానానికి డోకా లేదని నిరూపించాడు. అంతేకాదు, ఈ మ్యాచ్ విన్నింగ్ నాక్‌తో అతనితో కొత్త ఆశలూ చిగురించాయి.

తాను భారత్ తరఫున పరిమిత ఓవర్ల క్రికెట్‌తో పాటు టెస్టు క్రికెట్ ఆడాలనుకుంటున్నట్లు శాంసన్.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపాడు. అందుకు వారు సిద్ధంగా ఉండాలని సూచించినప్పటికీ, కొన్ని షరతులు విధించినట్లు వెల్లడించాడు. మరిన్ని రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడాలని సూచించినట్లు పేర్కొన్నాడు. “నేను టెస్టుల్లోనూ రాణించగలననే నమ్మకం ఉంది. కేవలం వైట్-బాల్ క్రికెట్‌కు మాత్రమే పరిమితం కావాలని కోరుకోవడం లేదు. భారత జట్టు తరఫున టెస్టు క్రికెట్ ఆడాలనేది నా కోరిక. ఈ మధ్య జరిగిన దులీప్ ట్రోఫీకి ముందే మేనేజ్‌మెంట్ నుంచి నాకు ఈ విషయం తెలిసింది. నన్ను రెడ్ బాల్ క్రికెట్ కోసం పరిగణిస్తున్నారని, దానిని సీరియస్‌గా తీసుకోవాలని, మరిన్ని రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడాలని సూచించారు..” అని శాంసన్ వెల్లడించాడు.

**ఆసీస్ పర్యటన.. మంచి అవకాశం**

ప్రస్తుతం భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య స్వదేశంలో మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో శాంసన్‌కు చోటు దక్కలేదు. వచ్చే నెలలో బోర్డర్ – గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకువెళ్లనుంది. ఈ టూర్‌కు ముందు సంజూ రెండు మంచి ఇన్నింగ్స్‌లు ఆడితే.. సెలెక్టర్ల నుంచి పిలుపు అందుకోవచ్చు.

# బెంగుళూరులో ఎడతెరిపిలేని వర్షం.. తొలి రోజు ఆట రద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగుళూరులో వర్షం కురుస్తుండటంతో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఇవాళ ప్రారంభం కావాల్సిన తొలి టెస్టు మొదటి రోజు ఆట రద్దయ్యింది. మ్యాచ్ ప్రారంభించేందుకు సిబ్బంది, అంపైర్లు ఎంత ప్రయత్నించినప్పటికీ, వరుణుడు మాత్రం కరుణించలేదు. అరగంటకోసారి వచ్చి అందరినీ పలకరిస్తున్నాడు. ఇప్పటికే మైదానం తడిగా మారడం.. వర్షం పూర్తిగా తగ్గే సూచనలు లేకపోవడంతో టీ బ్రేక్ తరువాత పిచ్ పరిశీలించిన అంపైర్లు తొలి రోజు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.


**ఉదయం నుంచే ఒకటే వర్షం**

బెంగుళూరులో ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. చిన్నస్వామి స్టేడియం డ్రైనేజీ వ్యవస్థ బాగుండటంతో వర్షం తగ్గుముఖం పడితే మ్యాచ్ ప్రారంభించవచ్చని అంపైర్లు భావించారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి. మీరెట్లా ఆడతారో చూస్తానంటూ వరుణుడు అక్కడ తిష్టవేసి కూర్చున్నాడు. చేసేదేం లేక అంపైర్లే ఆటను రద్దు చేసి హోటల్‌కు బయలుదేరారు.

**ఈ చిక్ డ్రెస్‌లో అంజలి మెరిసి పోయింది**



# ప్రభాస్ అక్కడికి వెళ్తాడా? ఇక్కడికే వస్తాడా?



**హైదరాబాద్ పెన్ పవర్:** కోలీవుడ్ స్టార్ సూర్య కథానాయకుడిగా భారీ కాన్వాస్ పై తెరకెక్కుతోన్న ‘కంగువ’పై ఎలాంటి అంచనాలు న్నాయన్నది చెప్పాల్సిన పనిలేదు. సూర్య కెరీర్ లో తొలి పాన్ ఇండియా రిలీజ్ ఇది. అంతే ప్రతిష్టా త్మకంగా తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ చిత్రానికి సంబంధించిన ప్రచార చిత్రాలు ఇప్పటికే అంతకంతకు హైప్ తీసుకొచ్చాయి. అన్ని పనులు పూర్తి చేసి నవంబర్ 14న చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా నిర్మాణంలో యూవీ క్రియేషన్స్ కూడా భాగస్వామి. స్టూడియో గ్రీన్స్ తో కలిసి యూవీ సంస్థ నిర్మిస్తుంది. అంటే ఈ సినిమా కి తప్పకుండా ప్రభాస్ సహకరించాల్సిందే. యూవీ అన్నది వాళ్ల సొంత సంస్థ అన్న సంగతి తెలిసిందే. కాబట్టి డార్లింగ్ తప్పకుండా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనే ఛాన్స్ ఉంది. అతడి ఎంట్రీ సినిమాకి కోట్ల రూపాయల ప్రచారాన్ని తీసుకొస్తుంది. ప్రభాస్ ప్రీరిలీజ్ మెయిన్ గెస్ట్ గా హైలైట్ అయ్యే అవకాశం ఉంది. అయితే ప్రభాస్ అందుకోసం చెన్నై వెళ్తారా? హైదరాబాద్ కే వరకే పరిమితం అవుతారా? అన్నది తేలాల్సిన అంశం. రెండు రాష్ట్రల్లోనూ భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తారు. అందులో ఎలాంటి డౌట్ లేదు. అయితే డార్లింగ్ చెన్నైకి వెళ్తారా? లేక హైదరాబాద్ ఈవెంట్ కివెళ్తరా? అన్నది బిగ్ క్వశ్చన్. ఈ రెండు గాక రెండు చోట్లా హాజరైతే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ఇదంతా పక్కన బెడితే సూర్య అంటే ప్రభాస్ కి విపరీతమైన అభిమానం. సూర్య కళ్లు అంటే పిచ్చి. ఇండియాలో కళ్లతో మాత్రమే నటించగల ఏకైక స్టార్ గా సూర్యని అభివర్ణిస్తారు. అలాంటి స్టార్ ఈవెంట్ కి డార్లింగ్ హాజరైతే? ఒకే వేదికపై సూర్య- ప్రభాస్ లను చూడటానికి రెండు కళ్లు చాలవేమో.

**ఈ ట్రెండింగ్ డ్రెస్‌తో హెబ్బా పటేల్ అబ్బురపరిచింది**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com